


## అట్టహాసంగా జానపద కళాకారుల ప్రదర్శన

-హాజరైన మంత్రి, ఎంఎల్ఎ, ప్రజా ప్రతినిధులు


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 15, ఆగష్టు 2022 | 16 పేజీలు







## వజ్రోత్సవ ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

16లో...

అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్
















## స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను శుభ్రపరిచిన బిజేపీ పట్టణ కమిటీ

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షులు కోనేరు చిన్నిల పిలుపుమేరకు పట్టణ అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో ఆజాదిక ఆమృత్ మహోత్సవంగా భాగంలో స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను పరిశుభ్రం చేసి పూలమాల వేశారు. స్థానిక తాతగుడి సెంటర్‌లోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని శుభ్రపరిచి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకుంటే వారి భావాలను నేటి తరాల వాళ్ళు రాబోయే తరాల వారికి అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, నియోజకవర్గ కన్వీనర్ కుంజా ధర్మ, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, సూరత్ సుదర్శన్, కొంజర్ల ముక్తేశ్వరరావు, యాసారపు నాగమణి, మండల కార్యదర్శి అన్నం సత్యనారాయణ, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పేరం ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ల సమస్యలు మా దృష్టికి తీసుకుని వస్తే పరిష్కరిస్తాం

**-ఉమ్మడి ఖమ్మం జిల్లా డ్రైవర్ల సంఘం అధ్యక్షులు అబ్దుల్ హాకీం**

భద్రాచలం, ప్రభాతవార్త :

కొత్తగూడెం మరియు భద్రాచలంలో పనిచేయుచున్న ప్రభుత్వ డ్రైవర్ల యొక్క సమస్యలు ఏమైనా ఉంటే మా దృష్టికి తీసుకుని వస్తే తప్పనిసరిగా పరిష్కరించడానికి కృషి చేస్తామని ఉమ్మడి ఖమ్మం జిల్లా డ్రైవర్ల సంఘం అధ్యక్షులు అబ్దుల్ హాకీం అన్నారు. శనివారం నాడు రాత్రి భద్రాచలంలోని డ్రైవర్ల యూనియన్ భవనంలో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వివిధ శాఖలలో పనిచేస్తున్న డ్రైవర్లు రాత్రి అనగా పగలనకా కుటుంబ సభ్యులను వదులుకొని అధికారులకు సేవ చేస్తూ ఉన్నామని అయినా మనకు వ్యక్తిగతంగా కొన్ని సమస్యలు ఉండవచ్చుని, కానీ పని ఒత్తిడిలో చెప్పుకోలేక మన యొక్క విధులు సక్రమంగా మనం చేయాల్సిన పనులు చేస్తూ మన కుటుంబాలను కూడా జాగ్రత్తగా చూసుకని అధికారుల మెప్పు పొందాలని ఆయన అన్నారు. అనంతరం భద్రాచలంలో పనిచేస్తున్న డ్రైవర్లకు హౌసింగ్ సొసైటీకి సంబంధించిన గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ చైర్మన్ సలీం, జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, జిల్లా సొసైటీ అధ్యక్షులు రామారావు, గౌడ్ గౌరవ సలహాదారు కోటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు రాఘవులు, కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షులు రామిరెడ్డి, ముఖ్యసలహదారుడు ఆదినారాయణ, ప్రచార కార్యదర్శి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న ఆలయంలో అభిషేకం

ఐనవోలు, ఆగస్టు 14, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీమల్లికారు ్జనస్వామి ఆలయంలో శ్రావణమాసం సందర ్భంగా లక్ష రుద్రాక్షలతో పాటు తొమ్మిది రకాల పండ్ల రసాలతో అభిషేకం చేశారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ ఆదేశాల అనుసారం 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా ఆలయం ఆవరణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, అర్చక సిబ్బంది అద్దంకి కిరణ ్, ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర ్చకుడు శ్రీనివాస్, ఐనవోలు మధుకర్ శర్మ, జూనియర్ అసిస్టెంట్ మధుకర్, నారాయణరావు, తిరుమలేశం, అర్చకులు మధుశర్మ, భాను ప్రసాద్, శ్రీనివాస్, వేదపండితులు పురుషోత్తమశర్మ, విక్రాంత్, వినాయక్‌జోషి, సిబ్బ ంది తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ కోసం పాట్లు

**-ప్రాణాలు తెగించి వాగు దాటుతున్న ఎన్.లక్ష్మీపురం వాసులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేస్తున్న రేషన్‌బియ్యం తెచ్చుకోవడానికి ఏజెన్సీలోని గిరిజన గ్రామాలకు చెందిన ప్రజలు తమ ప్రాణాలను అరచేతితో పట్టుకుని వాగులు, వంకలు దాటి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏజెన్సీ ప్రాంతంలో నెలకొని ఉంది. రేషన్ కోసం ఏజెన్సీ వాసుల కష్టాలు ఈ విధంగా ఉన్నాయి. మండల పరిధిలోని ఎన్.లక్ష్మీపురం గ్రామస్తులు ప్రతి నెల తమ రేషన్ బియ్యం తీసుకొనుటకు సమీప రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న సింగవరం గ్రామం వెళ్ళి తీసుకుంటుంటారు. కానీ వర్షాకాలంలో ఆ రెండు గ్రామాల మధ్య పెద్ద వాగు అనే వాడు ఉండడంతో వర్షాకాల సమయంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎన్.లక్ష్మీపురం గ్రామం నుండి ఆంధ్రలో ఉన్న గట్టుగూడెం, కన్నాయిగూడెం, మరలా తెలంగాణలో ఉన్న తూరుబాక, రెడ్డిపాలెం, పాతమారేడుబాక మీదుగా సుమారు 15 కిలోమీటర్ల మేర ప్రయాణించి సింగవరం గ్రామంలో ఉన్న స్టోర్‌లో రేషన్‌బియ్యాన్ని తీసుకోవాల్సి వస్తుంది. ఆ రెండు గ్రామాల మధ్య ఉన్న పెద్దవాగుపై ఆ గ్రామస్తులు బ్రిడ్జి నిర్మించాలని ఎన్నో సంవత్సరాలుగా పోరాడుతూ ఉన్నారు. అయితే 2019వ సంవత్సరంలో ఐటిడిఏ ఉన్నతాధికారులు ఆ వాగుపై బ్రిడ్జికి బదులు చప్టా నిర్మించుటకు కోటి రూపాయలు మంజూరు చేశారు. 2019లో పనులు ప్రారంభించిన తరువాత ఆ చప్టాను పూర్తి చేసి అధికారులు చేతులు దులుపుకున్నారు. కానీ అదే సంవత్సరంలో అధిక వర్షాలకు పెద్ద వాగు ఉధృతంగా ప్రవహించడంతో ఆ చప్టా నీళ్ళల్లో కొట్టుకుపోయింది. ప్రభుత్వం వెచ్చించిన కోటి రూపాయల సొమ్ము నీళ్ళ పాలు అయ్యాయి. మరలా ఆ రెండు గ్రామాల మధ్య వర్షాకాలంలో రాకపోకలకు అంతరాయాలు ఏర్పడి పాత పరిస్థితే మళ్ళీ తిరిగి వచ్చిందని వాపోతున్నారు. ఇదిలా ఉండగా ఆదివారం ఎన్.లక్ష్మీపురం గ్రామస్తులు రేషన్ తీసుకోవడానికి 15 కిలోమీటర్ల మేర చుట్టూ తిరిగి సింగవరం గ్రామం వచ్చి అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఏజెన్సీని గిరిజన గ్రామాల ప్రజలు వర్షాకాలంలో ఎదుర్కొంటున్న పరిస్థితులను గమనించి పెద్దవాగుపై బ్రిడ్జి నిర్మించాలని ఆ ప్రాంత వాసులు కోరుకుంటున్నారు.





## బూర్గంపహాడ్‌కు పోలవరం ప్యాకేజీ ప్రకటించాలి

**-గోదావరిలో నిరసన వ్యక్తం చేసిన బూర్గంపహాడ్ వాసులు**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన బూర్గంపహాడ్ పోలవరం ప్యాకేజీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బూర్గంపహాడ్‌లోని ఎస్సీ కాలనీ వాసులు గోదావరిలో దిగి నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం గోదావరిలో మోకాలు లోతులో దిగి ప్రభుత్వాలు తమ గోడును వినాలని బూర్గంపహాడ్‌కు పోలవరం ప్యాకేజీ ప్రకటించాలని వారు నినాదాలు చేశారు. అదేవిధ:గా సురక్షితమైన, మైదాన ప్రాంతాల్లో తమకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలని నిదానాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ .. ఇప్పటివరకు కిన్నెరసాని, గోదావరి నది పరివాహక ప్రాంతాల వరదలతో మండల కేంద్రమైన బూర్గంపహాడ్ ముంపుకు గురి అయ్యిందని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంమూలంగా బూర్గంపహాడ్ మరింత ముంపుకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని, పోలవరం బ్యాక్ వాటర్ వలన గత నెలలో వచ్చిన గోదావరి వలన బూర్గంపహాడ్ మండలంలోని ప్రధానంగా ఎస్సీ కాలనీ మరింత ముంపుకు గురై సర్వం కోల్పోయారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బూర్గంపహాడ్‌లోని ముంపు వాసులకు మైదాన ప్రాంతాల్లో ఇళ్ళ స్థలాలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు తమ గోడుకు పరిష్కారం చూడాలని వారు అన్నారు. ప్రధానంగా ఎస్సీ కాలనీ మరింత ముందుకు గురై సర్వం కోల్పోయి నిరాశ్రయులుగా మారారని అన్నారు. కేంద్రం ప్రభుత్వం బూర్గంపహాడ్‌కు పోలవరం ప్యాకేజీ ప్రకటించాలని వారు అన్నారు. పాలక ప్రభుత్వాలు తమపై దృష్టి సారించాలని, తమ గోడుకు పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ ఎస్సీ కాలనీ వాసులు తోకల రవిప్రసాద్, కేసుపాక రామకృష్ణ, గ్రామపంచాయతీ వార్డుమెంబర్ కేసుపాక లీలావతి, మాజీ వార్డుమెంబర్ కేసుపాక బూబమ్మ, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, కేసుపాక రవివర్మ, అలవాల దుర్గాప్రసాద్, తోకల శ్రీను, బండ్ల శోభనాద్రి తదితరులు పాల్గొన్నారు.



## ఉల్లాస భరితంగా ఫ్రీడం ఆటల పోటీలు

**-విజేతలకు జాయింట్‌కలెక్టర్ చేతులమీదుగా బహుమతులు ప్రధానం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని మండల స్థాయి ఫ్రీడం కప్ ఆటల పోటీలు ఆదివారం ఆర్లగూడెం ఆశ్రమ పాఠశాలలో ఉల్లాస భరితంగా జరిగాయి. విజేతలకు జిల్లా జాయింట్ కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు చేతులమీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఆదివారం ఆర్లగూడెం ఆశ్రమ పాఠశాలలో ఖోఖో, వాలీబాల్, త్రాగులాగుట, షార్ట్‌ఫుట్ తదితర ఆటలను అధికారులు నిర్వహించారు. ఈ ఆటల పోటీల్లో కబడ్డీ ఆటలో మొదటి బహుమతి కొత్తపల్లి గ్రామానికి చెందిన టీంకు, రెండవ బహుమతి ప్రగళ్ళపల్లి గ్రామానికి చెందిన టీంకు లభించగా వాలీబాల్ పోటీల్లో మొదటి బహుమతి పర్ణశాల టీం, ద్వితీయ బహుమతిని రామచంద్రునిపేట టీం కైవసం చేసుకున్నాయి. ఖోఖోలో మొదటి బహుమతి ప్రగళ్ళపల్లి టీం, రెండవ బహుమతి లచ్చిగూడెం టీంకు లభించాయి. విజేతలకు జాయింట్ కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపి బహుమతుల ప్రధానం చేశారు. అలాగే మహిళల కోసం త్రాగులాగుట, షార్ట్‌ఫుట్ తదితర క్రీడలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీవో ముత్యాలరావు, ఆర్లగూడెం సర్పంచ్ కొర్సా సునీత, ఉపసర్పంచ్ కొర్సా నర్సింహారావు, ఎంపీటీసీ పాయం లలిత, ఆర్లగూడెం హెచ్ఎం రామారావు, పీడీ, పీఈటీలు హరికృష్ణ, పూర్ణచంద్రరావు, ముత్తయ్య, వెంకటేష్, మహాలక్ష్మి, పలువురు గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# చాగల్లు గ్రామ ఉపసర్పంచ్ రవికుమార్ మృతి

## సంతాపం తెలిపిన ఎమ్మెల్యే రాజయ్య

## రూ.25వేలు ఆర్థికసాయం అందించిన సర్పంచ్

**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు14, ప్రభాతవార్త:** మండలంలోని చాగల్లు గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ పొన్నబోయిన రవికుమార్ (31) అనారోగ్య కారణాలతో గత 15రోజులుగా హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతిచెందాడు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆదివారం రవికుమార్ మృతదేహంపై పూలమాలవేసి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

**– ఆర్థికసాయం చేసిన సర్పంచ్..:**

తోటి మిత్రుడు ఉపసర్పంచ్ రవికుమార్ మృతిచెందాడనే వార్త తెలుసుకున్న గ్రామసర్పంచ్ పోగుల సారంగపాణి విషాదం వ్యక్తంచేశారు. ఆదివారం రవికుమార్ స్వగృహం చేరుకుని ఆయన భౌతికకాయంపై పూలమాలవేసి నివాళులర్పించారు.

అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేసి తక్షణ ఖర్చుల నిమిత్తం వార్డు సభ్యులతో కలిసి సర్పంచ్ రూ.25వేలు ఆర్థికసాయం అందచేశారు. కాగా, మృతుడు రవికుమార్‌కు భార్య స్రవంతి, కుమార్తె దీక్ష, కుమారుడు సాయి మనోరంజన్ ఉన్నారు. తనతండ్రి చనిపోయిన విషయం అర్థం కాని చిరుప్రాయంలో కొడుకు తండ్రి చితికి నిప్పంటిస్తుంటే గ్రామస్తులు కన్నీరు మున్నీరయ్యారు. రవికుమార్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కార్యక్రమంలో వార్డుసభ్యులు కనకం జయశీల, పోలుసంతోష్, బూర్లరమేష్, బూర్ల యాకలక్ష్మీ, గూడూరు జయలక్ష్మీ, సింగపురం చిరంజీవి, ముప్పిడి అనిత, సత్తు విజయ, బాస్కుల విక్రమ్, పొన్నరజిత పాల్గొన్నారు.



# మృతి చెందిన కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

## జిల్లా అధ్యక్షుడు ఎండీ సాధిక్



**మామునూర్, ఆగస్టు 14, ప్రభాతవార్త**

భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్న రాము అనే వ్యక్తి పని చేస్తున్న ప్రదేశంలో ప్రమాదవశాత్తు నాల్గవ అంతస్తు నుంచి క్రిందపడి మృతి చెందడంతో అక్కడికక్కడే మృతి చెందడంతో విషయం తెలుసుకున్న తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గిన్నారపు మహేందర్, జిల్లా అధ్యక్షులు ఎండీ సాధిక్ అక్కడికిచేరుకొని ప్రమాదానికి సంబంధించిన వివరాలు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి జరగాల్సిన కార్యక్రమాలకు సహకరించారు అనంతరం సాధిక్ ఆధ్వర్యంలో టీబీఎన్ఆర్‌కేఎస్ కార్మిక నాయకులు కలిసి మృతి చెందిన రాము కుటుంబానికి న్యాయం జరిగేలా ఇంటి యజమాని, కూలీకి పిలిచిన మేస్త్రాని వీరి ఇరువురిని సమావేశపరిచి రాము మరణంతో వారి కుటుంబం నిర్వీర్యం అయ్యే పరిస్థితులున్నాయని తెలియపరిచి వారి కుటుంబానికి తగిన సహాయ సహకారం అందివ్వాలని కోరారు. పెద్ద మనస్సు చేసుకొని ఇంటి యజమాని వెంకటస్వామి, మేస్త్రీ బ్రహ్మాయ్య ఆర్థిక సహాయం చేయుటకు ఒప్పుకొని మూడు లక్షల యాభైవేల రూపాయలకు రెండు లక్షలు రాము కుటుంబానికి అప్పచెప్పడం జరిగిందని సాధిక్ తెలిపారు. అనంతరం సాధిక్ మాట్లాడుతూ కార్మికునికి, కార్మిక కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా ముందుంటానని, కంటికి రెప్పలా కాపాడుకుంటూ సాధ్యమైనంత సహాకారం అందిస్తామని ఎండీ సాధిక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్‌లు రెనుమల శ్యాం వేల్పుల కళ్యాణ్, దుప్పటి సాంబయ్య మినుగు రవి, కుక్కముడి బద్రయ్య జీఎల్ల య్య, కార్మికులు మృతుని బంధువులు తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

# ఎస్.యు.జే జాతీయ కార్యవర్గ సభ్యునిగా తోకల అనిల్ కుమార్

**వరంగల్, ఆగస్టు 14, ప్రభాతవార్త**



నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్టు (ఇండియా) ఎన్నికల్లో తెలంగాణ నుంచి తోకల అనిల్‌కుమార్ జాతీయ కార్యవర్గ సభ్యులుగా గెలుపొందారు. అనంతరం జాతీయ సభ్యునిగా గెలిచిన ధృవీకరణ పత్రం స్వీకరించి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను జాతీయ స్థాయిలో తీసుకెళ్లి పరిష్కారం కోసం పోరాటం చేస్తానన్నారు. యూనియన్ ముసుగులో జరుగుతన్న అరాచకాలని తోటి పాత్రికేయులకు అవగాహణ కల్పిస్తానని, జర్నలిస్ట్ హక్కుల సాధనకై చైతన్య పరుస్తానన్నారు. జర్నలిజంలో ఒకప్పటి పరిస్థితులు లేవని యాజమాన్యాల వత్తిళ్లకు బలికాకుండా పరిస్థితులకు అనుకూలంగా నడుచుకోవాలని, వృత్తికంటే మనకుటుంబం ముఖ్యమని సూచించారు. ఎస్‌యుజే జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నిక కావడానికి సహకరించిన జాతీయ అధ్యక్షులు అశోక్‌మాలిక్, ప్రధాన కార్యదర్శి సురేష్ శర్మ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నారగోని పురుషోత్తం జిల్లా రా ష్ట్ర నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# సంగెం మండలంలో ఘనంగా పోచమ్మ బోనాలు



**సంగెం, ఆగస్టు 14, ప్రభాతవార్త**

శ్రావణ శుద్ధ తదియ ఆదివారం పోచమ్మ దేవతకు సంగెం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పోచమ్మ బోనాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు పోచమ్మ దేవాలయాలను, అత్యంత సుందరంగా విద్యుత్ ద్వీపాలంకరణతో కనువిందుగావించారు. భక్తులు ఎలాంటి అసంతృప్తికి లోనుకాకుండా పోచమ్మతల్లికి బోనాలు చెల్లించుకొనుటకు దేవాలయ ప్రాంగణం చుట్టూ సౌకర్యాలు కల్పించారు. సంగెం మండల కేంద్రంలో నిర్వహించిన పోచమ్మ తల్లికి బోనాలు చెల్లింపులో భాగంగా ఎంపీపీ కందకట్ల కళావతి బోనమెత్తుకొని గ్రామ ప్రజలతో వెళ్లి అత్యంత భక్తి శ్రద్ధలతో పోచమ్మ దేవతకు బోనం చెల్లించింది సంగెం మండల ప్రజలను ఆయురారోగ్యాలతో అనుగ్రహించాలని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుండేటి బాబు, మండల రైతు సమితి అధ్యక్షులు కే.నరహరి, ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య, నాయకులు కోడూరి సదయ్య గౌడ్, మునుకుంట్ల మోహన్, ఎం కోటేశ్వర్, ఏ. రాజ్‌కుమార్, ఆయా గ్రామాల్లో నిర్వహించిన పోచమ్మబోనాల ఉత్సవంలో సర్పంచ్‌లు ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, నాయకులు పాల్గొన్నారు.

# నాగుర్లకు శుభాకాంక్షలు తెలిపిన ఆరె సంక్షేమ సంఘం



**ఎల్కతుర్తి, ఆగస్టు 14, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో హన్మకొండ జిల్లా ఆరెకుల సంఘం నాయకులు శివాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు బూర్గుల రామారావు మండల ఆరెకుల మండల అధ్యక్షులు కుడితాడి రాజు ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నాగుర్ల వెంకటేశ్వర్ రావు, పార్టీకి చేస్తున్న సేవలను గతంలో కేసీఆర్ గుర్తించి రైతు విమోచన కమీషన్ చైర్మన్‌గా అందించిన సేవలను గుర్తించి తిరిగి మరో మారు తెలంగాణ రాష్ట్ర రైతు ఋుణవిమోచన కమిషణ్ చైర్మన్‌గా పునర్నియామకరం చేసిన సందర్భంగా వెంకన్న నివాసానికి వెళ్లిన ఆరె సంక్షేమ జిల్లా అధ్యక్షులు హింగే శివాజీ నాయకుల ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పేర్వాల లింగమూర్తి, కుడ్లే మనోహర్ రావు, కరాబు రాజేశ్వర్ రావు, వాడికారి బాబురావు, తుమ్మనపల్లి రామేశ్వర్ రావు, సిరిసేచందర్ రావు, సుకినే సుధాకర్, మండల సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు బూర్గుల రామారావు అంబీరు శ్రీ నివాస్, హింగే భాస్కర్, నాగుర్ల కృష్ణమూర్తి, దీపక్ రాజేశ్వర్ రావు, ఎల్కతుర్తి మండల అధ్యక్షులు కుడితాడి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



# షార్ట్‌సర్క్యూట్‌తో బట్టల షాపు దగ్ధం

**జనగామ, ఆగస్టు14, ప్రభాతవార్త:**

శనివారం అర్ధరాత్రి 12గంటల సమయంలో జనగామ జిల్లాకే ంద్రంలోని పోచమ్మ టెంపుల్ లైన్‌లో ఉన్న వెంకటసాయి డ్రెస్సెస్‌షాపులో షార్ట్‌సర్క్యూట్ కావడంతో అందులో ఉన్న బట్టలు, సామాగ్రి పూర్తిగా కాలిపోయాయి. సమాచారం అందుకున్న ఫైర్ ఇంజన్ పోలీసులు, స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మంటలు ఆర్పారు. అప్పటికే అందులో ఉన్న బట్టలు పూర్తిగా కాలిపోయాయి. సుమారు 3లక్షల నష్టం రిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు వేడుకుంటున్నారు.

# ఆపదలో ఉన్న వారికి అండ సీఎం సహాయనిధి

**నెక్కొండ, ఆగస్టు 14,ప్రభాతవార్త**

ఆపదలో ఉన్న ఎంతో మంది అనారోగ్య బాదితులకు సీఎం సహాయానిధి అండగానిలుస్తుందని మండల పార్టీ అధ్యక్షులు సంగాని సూరయ్య అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చొరవతో మంజూరి అయిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మండలంలోని వెంకటాపురం, అలంకానిపేట, తోపనపల్లి, రెడ్యానాయక్‌తండా, గ్రామాల్లో పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సరోజ హరికిషన్‌నాయక్, రెడ్లవాడ సొసైటి చైర్మన్ జలగం సంపత్‌రావు, మాజీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ సూరం రాజిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, కొమ్ము రమేష్‌యాదవ్, బొల్లెబోయిన వీరస్వామి, మాజీ వైస్ ఎంపిపి సారంగపాణి, సర్పంచ్‌లు అనంతలక్ష్మి, రవి, బీమ్లానాయక్, జి.కుమార్,ఫకీర్, మియా, ఎంపిటిసిలు, కర్పూరపు శ్రీనివాస్, అపర్ణ రవీందర్‌రావు, మండల నాయకులు బక్కి కుమారస్వామి, నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక కుటుంబాలను ఆదుకోవాలి

**భీమదేవరపల్లి, ప్రభాతవార్త**



భవన నిర్మాణ కార్మిక కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాలని జిల్లా కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి అశోక్‌ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం అశోక్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ప్రమాదవశాత్తు దివ్యాంగులుగామారితే వారి కుటుంబాలని ఆదుకోవాలని శాశ్వత లేబర్ కార్డు వర్తింపచేయాలని సాధారణ ప్రమాదవశాత్తు భవన నిర్మాణ కార్మికులు మరణించిన ఐదు లక్షల ఎక్సే గ్రేషియా ఇవ్వాలని ఈఎస్ఐ ఆస్పత్రిలో చిక్సిత సౌకర్యం కల్పించాలని ఇల్లులేని కార్మికులకు ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# 21వ డివిజన్‌లో స్వతంత్ర భారత వజ్రోత్సవ ఫ్రీడమ్ ర్యాలీ




**కాశిబుగ్గ, ఆగస్టు 14, ప్రభాతవార్త**

స్వతంత్ర భాతర వజ్రోత్సవాల్లో భాగంగా 21వ డివిజన్ తిలక్ రోడ్డులో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. స్థానిక కార్పోరేటర్ ఎండీ ఫుర్ఖాన్ ఆధ్వర్యంలో తిలక్ రోడ్డు విగ్రహం నుంచి శాంతినగర్ సెంటర్ వరకు నిర్వహించారు. ఈ ర్యాలీలో చార్బౌలీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులుకార్మికులు స్థానిక నాయకులతో కలిసి ఫ్రీడం ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 75వ స్వాతంత్ర దినోత్సవ నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగించారు. ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురవేసి జాతీయ సమైక్యతను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీఆర్ఎస్ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పరకాల వార్త

## పరకాలలో ఘనంగా పోచమ్మ బోనాలు

పరకాల, ఆగస్టు 14, ప్రభాతవార్త



పోచమ్మ బోనాల ఉత్సవాలు విశ్వబ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళలు, ఆడపడుచులు బోనమెత్తి ఊరేగింపు నిర్వహించారు. బోనాల ఊరేగింపులో డప్పు చప్పుళ్లు, డోలు వాయిద్యాల నడుమ శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు, యువకులు, పిల్లల కేరింతలు చూపరులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి. బోనాల సందర్భంగా పట్టణంలో పండగ వాతావరణం నెలకొంది. పోచమ్మ అమ్మవారికి భక్తి శ్రద్ధలతో భక్తులు పూజలు నిర్వహించి దీప, దూప నైవేద్యాలు సమర్పించారు. కోరిన కోర్కెలు తీర్చాలని అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు.

## సామూహిక జాతీయ గీతాలాపన



పర్వతగిరి, ఆగస్టు 14,ప్రభాతవార్త

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని స్థానిక ఎస్ఐ దేవేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానికులతో కలిసి పోలీసులు జాతీయ గీతాన్ని ఆలపించా కార్యక్రమంలో యువజన సంఘం మండల కన్వీనర్ వల్లందాస్ వెంకన్న, వడ్లకొండ అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ క్షులు వల్లం దాస్‌వెంకన్న, వెలుగు ఎస్ఎస్ఎల్ మండల అధ్యక్షుడు నరుకుడు రవీందర్, కాంగ్రెస్ పార్టీ వల్లందాస్ రాజు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వడ్లకొండ దాస్, చిన్న అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వడ్లకొండ గ్రామ పెద్దలు, నరుకుడు సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎర్రబెల్లి ప్రదీప్ రావు



పోచమ్మమైదానం, ఆగస్టు 14, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్ పరిధిలోని రామనాథపురి 2, బ్యాంక్ కాలనీ చెందిన బొడకుంట్ల గణేష్ మాతృమూర్తి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులర్పించిన వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, ముఖ్య నాయకులు తాబేటి వెంకట్ గౌడ్, కందిమల్ల మహేష్, నైనీష్, తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలు వెలకట్టలేనివి



చెన్నారావుపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త

దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని ఎస్ఐ తోట మహేందర్ అన్నారు. స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మండల కేంద్రం చెన్నారావుపేటలో ఆదివారం మండల పాత్రికేయుల ఆధ్వర్యంలో ఫ్రీడమ్ ర్యాలీ చేపట్టారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ఐ, చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్యలు జాతీయ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నాటి స్వాతంత్ర్య వీరుల పోరాటాన్ని నేటి యువతరం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సంఘ విద్రోహ శక్తులను మట్టుపెట్టి దేశ ఔన్నత్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. అలాగే తమవంతు బాధ్యతగా నేటి పౌరులు దేశ స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పాత్రికేయులు ఎం.ఎ.వహీద్, బోనగాని రమేష్, ఆకుల అశోక్, కాసుల రామ్మోహనచారి, నర్మెట్ట యాదగిరి, గుగులోతు నర్సింహా, కుండె కర్ణాకర్, ముత్యంరాజు, సూర రంజిత్, రాసమల్ల సతీష్,సిద్ధార్థ గురుకులం హెచ్ఎం కర్ణాకర్‌రెడ్డి, కొండపర్తి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సమాదుల స్థలం అన్యాక్రాంతం

## చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులడిమాండ్



చెన్నారావుపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త

స్మశానవాటిక స్థలం అన్యాక్రాంతం అవుతుందంటూ మండలంలోని చెన్నారావుపేట గ్రామ శివారు నెంబర్ వన్ కాలనీ వాసులు పేర్కొంటున్నారు. ఈ మేరకు గ్రామ పరిధిలో ఉన్నటువంటి దళితులకు సమీపంలోని గుట్టల మధ్యలో అంత క్రియలు నిర్వహించే వారన్నారు. ఈ గుట్ట ప్రాంతంలో సుమారు 200 సమాదులు ఉండేవన్నారు. అట్టి స్థలాన్ని కొంత మంది వ్యక్తులు అన్యాక్రాంతం చేస్తున్నారన్నారు. ఈ మేరకు కాలనీ వాసులు ఆదివారం అట్టి స్థలాన్ని సందర్శించారు.

**చర్యలు తీసుకోవాలి....**

కాగా కాలనీ వాసులకు పెద్ద దిక్కుగా ఉన్న ఇట్టి స్థలం ఆక్రమణపై రెవిన్యూ అధికారులు స్పందించాలని కాలని పెద్దలు బర్ల దేవదాసు, టేకుల సాంబయ్య, ఆకులపెల్లి ఉప్పలయ్య, కొనకటిరమేష్,జంగిలిరాజు, నర్మెట్ట సాంబయ్య, సాదు నర్సింగరావు, తదితరులు పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వం పేద దళితుల కోసం భూమి కేటాయిస్తే చెన్నారావుపేట గ్రామానికి చెందిన వ్యక్తులు క్రమేణా ఆక్రమణకు పాల్పడుతున్నారన్నారు.దీనిపై గతంలోనే సంబంధిత జిల్లా అధికారులకు ఫిర్యాదు సైతం చేయడం జరిగిందన్నారు. గ్రామకంటం,మిగులు భూములను స్మశానవాటిక స్థలాలను కాపాడిల్సింది పోయి అన్యాక్రాంతం అవుతున్న అటు అధికారులు, ఇటు గ్రామపంచాయతి స్పందించడం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి భూ ఆక్రమణలపై విచారణ చేపట్టి కాలనీ వాసులకు న్యాయం చేయాలన్నారు.

## దళిత పంచాయితీ కార్యదర్శిపై దాడిని ఖండిస్తున్నాం

-ఎమ్మెస్పీ నాయకులు గంగారపు శ్రీనివాస్



ధర్మసాగర్, ఆగస్టు 14, ప్రభాతవార్త

మండలంలోని దేవునూర్ గ్రామంలో శనివారం పంచాయితీ కార్యదర్శి జాన్‌పాల్‌పై కారోబార్ వాజిద్ అతని అనుచరులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెస్పీ, ఎమ్మార్పిఎస్ నాయకులు గంగారపు శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక దళిత కార్యదర్శి తన విధులు నిర్వహిస్తుండగా కారోబార్ వాజిద్ అతను అనుచరులు దాడి చేయడం సరైన విధానం కాదన్నారు. నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శిపై కావల్సుకొని దాడికి పాల్పడడం సిగ్గుచేటని వాఖ్యానించారు. ఇట్టి విషయంపై సంబంధిత అధికారులు, స్థానిక పోలీసులు విచారణ చేసి దాడి చేసిన గుండాలపైకేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోసారి ఉద్యోగస్తులపై ఇలాంటి సంఘటనలు జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండల ఇంచార్జ్ బొడ్డు శాంతి సాగర్, ప్రతాప్, కొట్టె శివ, కళ్యాణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య పోరాట యోధుల బలిదానాల చిరస్మరణీయం

-వరంగల్ తూర్పు బీజేపి ఇంచార్జ్ కుసుమ సతీష్ బాబు





వరంగల్, ఆగస్టు 14, ప్రభాతవార్త

భారతదేశ స్వాతంత్ర్య పోరాట సమరయోధుల బలిదానాల ఫలితమే ప్రస్తుత స్వేచ్ఛా జీవితం జీవిస్తున్నామని వరంగల్ తూర్పు బీజేపి ఇంచార్జ్ కుసుమ సతీష్ బాబు అన్నారు. భారతదేశప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు కులాలకు మతాలకు, పార్టీలకు, జాతి బేధం లేకుండా దేశమంతా నిర్వహిస్తున్న 75వ స్వతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా ఆదివారం కేసుమ సతీష్ బాబు ఆధ్వర్యంలో నగరంలోని సర్దార్ వల్లాభాయ్ పటేల్, మహాత్మగాంధి, బాబాసాహెబ్ అంబేద్కర్, లోకమాన్య తిలక్ మహనుభావుల విగ్రహాలను శుద్ధి చేసి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల బలిదానాలు చిరస్మరణీయమని వారి పోరాట ఫలితంగా ప్రస్తుతం దేశంలో స్వేచ్ఛా జీవితం గడుపుతున్నామని అన్నారు. వజ్రోత్సవాల సందర్భంగా మహనీయులకు సేవ చేసే భాగ్యం రావడం అదృష్టమని వారి స్ఫూర్తితో ప్రతి ఒక్క భారతీయుడు ముఖ్యంగా యువత దేశ భక్తిని గుండెల్లో భద్రపరుచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంచుకున్నపుడే దేశరక్షణ, అభివృద్ధి సాధ్యమని, ఐక్యతతోనే దేశానికి నిజమైన రక్షణ అని అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు, బీజేపి తూర్పు కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ పంపిణీ

మట్టేవాడ, ఆగస్టు 14, ప్రభాతవార్త

లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో లయన్ పెరుమాండ్ల రాజేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని రామన్నపేటకు శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థాన ప్రాంగణంలో రామన్నపేటకు చెందిన మొహ్మద్ అఫ్సన్ అనే ఒక పేద మహిళకు కుట్టుమిషన్‌ను స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్స్ కలిసి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ డాక్టర్ బైరి లక్ష్మీనారాయణ విచ్చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు లయన్స్ ఎప్పుడూ అండగా ఉంటారని రాజేష్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆదర్శనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు అప్పరాజు మాట్లాడుతూ రాజేష్ దంపతులకు స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి మడిశెట్టి నరహరి, ఉపాధ్యక్షుడు ఉదయ భాస్కర్, జాయింట్ సెక్రటరీ ఆర్.కే. రాజు, కిక్ బాక్సర్లు నికేశ్ రెడ్డి, ఎడ్ల అన్వేష్, ఈ కార్యక్రానికి సహకరించిన పెరుమాండ్ల రాజేష్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.



## మృతురాలి కుటుంబానికి పరామర్శ

నెక్కొండ, ఆగస్టు 14, ప్రభాతవార్త



మండలం లోని అలంకానిపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎడ్ల కృష్ణయ్య కుమార్తె కమటం స్వరూప అనారోగ్యంతో మృతిచెందగా మాజీ ఎంపిపి గటికి అజయ్‌కుమార్ ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఆయనవెంట పలువురు బిజెపి నాయకులు, పాల్గొన్నారు.

## నేరస్తులపై చట్టపరమైన చర్యలు తప్పవు



బచ్చన్నపేట, ఆగస్టు14, ప్రభాతవార్త:
సమాజంలో ప్రజలకు ఇబ్బంది కలిగించే వారికి చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ నవీన్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలోని స్థానికపోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్లకు, నేరారోపణ ఉన్నవారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈసందర్భంగా సమాజపరంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు గురిచేసినా వారికి చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్ఐ సృజన్‌కుమార్, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

## దేశభక్తి మాటలతో కాదు గుండె నిండా నింపుకోవాలి

### సహస్త్ర సీమబల్ జవాన్ చీమల రాజ్‌కుమార్

వరంగల్, ఆగష్టు 14, ప్రభాతవార్త



దేశమే ఊపిరిగా దేశభక్తి ప్రాణంగా భావనే చీమల రాజ్‌కుమార్‌ను సహస్ర సీమాబల్‌జవాన్‌ను చేసింది. దేశ ప్రజలను రక్షించే అరుదైన అవకాశం దేశం కోసం ప్రాణ త్యాగం సైతం చేసే అవకాశం జవాన్‌కు మాత్రమే గౌరవం దక్కుతుంది. ఆదివారం 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల వేడుకల్లో భాగంగా ఢిల్లీలో రాష్ట్రపతి భవన్ వద్ద బందోబస్తు విభాగంలో విధులు నిర్వహిస్తున్న అరుదైన అవకాశం దక్కించుకున్నాడు. దేశానికి సేవ చేయడం ఎంతో ఆనందంగా గర్వంగా ఉందని యువత ఎల్లప్పుడూ దేశరక్షణకు సిద్ధంగా ఉండాలని గత 15 సంవత్సరాలుగా దేశ రక్షణలో పాలుపంచుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని దేశభక్తిని చాటడం ఒక్క భారతదేశం సిపాయికే సాధ్యం అవుతుందని ఉమ్మడి వరంగల్‌జిల్లాకు చెందిన చీమల రాజ్‌కుమార్‌ను చూస్తుంటే అర్థం అవుతుంది.

## 6 నెలల పీఆర్సీ బకాయిలు విడుదల చేయాలి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామారాజేష్ ఖన్నా డిమాండ్

ఖిలావరంగల్, ఆగష్టు 14, ప్రభాతవార్త



నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలోపనిచేస్తున్న సుమారు 15వేల మంది ఉద్యోగులకు 6 నెలల పీఆర్సీ బకాయిలు జులై 2021 నుంచి జనవరి 2022 వరకు 6 నెలలు బకాయిలు ఇంతవరకు చెల్లించలేదని ప్రభుత్వం వెంటనే వాటిని విడుదల చేయాలని ఎన్‌హెచ్‌ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేష్ ఖన్నా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న ఎంప్లాయిస్ వేతనాలు సమయానికి అందకపోయినా ప్రజాసేవలో ముందుగా నిలిచి సేవలు అందిస్తున్నామని మరి అలాంటి అందరికి పీఆర్సీ ఏరియల్స్ విడుదల చేయకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. వెంటనే విడుదల చేయాలని అలాగే కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## కొన్నె జడ్పీలో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



బచ్చన్నపేట, ఆగస్టు14, ప్రభాతవార్త:
మండలంలోని కొన్నె జిల్లాపరిషత్ సెకండరీ పాఠశాలకు చెందిన 1997-98బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఆదివారం హైస్కూల్ ఆవరణలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపు 80మంది విద్యార్థులు పాల్గొని గురువులను సన్మానించారు. అనంతరం వారి అలనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని సంతోషం వ్యక్తంచేశారు.

## వజ్రోత్సవాల్లో భాగంగా దివ్యాంగుల ర్యాలీ



పాలకుర్తి, ఆగస్టు14, ప్రభాతవార్త:
75స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని దివ్యాంగుల సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తా నుంచి గుడివాడ చౌరస్తా వరకు స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా దివ్యాంగుల సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు రావుల సత్యనారాయణ, మంద ఎల్లయ్య మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు స్ఫూర్తిని తీసుకుని ముందుకు వెళ్లాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి వేడుకల్లో అందరం భాగస్వాములను కావాలన్నారు. కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం నాయకులు వెంకన్న,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఎన్‌ఆర్‌కేస్ జిల్లాముఖ్య నాయకుల సమావేశం

### ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు కామల్ల అయిలయ్య




మామునూర్, ఆగష్టు 14, ప్రభాతవార్త
భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం (బీఎన్‌ఆర్‌కేఎస్) జిల్లా ముఖ్య నాయకుల సమావేశానికి బీఎన్‌ఆర్‌కేఎస్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర అధ్యక్షుడు కామల్ల అయిలయ్య ముఖ్య అతిథిగా హన్మకొండ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత సమస్యల పరిస్థితుల దృష్ట్యా దానికి అనుకూలంగా సంఘ నియమ నిబంధనలు మార్చుకుంటూ ముందుకు పోవాలని, సంఘ బలోపేతానికి, కార్మిక సంక్షేమానికి జిల్లా నాయకులు ఏకమై గ్రామ కార్మిక స్థాయి నుంచి కృషి చేయాల్సిన తరుణం ఆసన్నమైందని అయిలయ్య కార్మికులకు సూచించారు. కార్మికుడు సంక్షేమ ఫలాలు అనుభవించాలి, హక్కుల ద్వారా తన విలువలు పెంపొందించుకోవాలనే కోణంలో ఒక్కరి ఆలోచనలో నుంచి పుట్టి ఒక్క వ్యక్తి నుంచి కార్మిక సమూహంతో ఒక బలమైన బీఎన్‌ఆర్‌కేఎస్ సంఘంగా అవతరించిందని కామల్ల అయిలయ్య అన్నారు. కాని కొందరు కావాలని పని కట్టుకొని బీఎన్‌ఆర్‌కేఎస్ సంఘాన్ని భ్రష్టు పట్టివ్వాలని, చూస్తున్నారని కాబట్టి అనుక్షణం కార్మికులు కనిపెడుతూ అలాంటి వారిని దూరం పెడుతూ బీఎన్‌ఆర్‌కేఎస్ సంఘాన్న బద్నాం కాకుండా జాగ్రత్త పడుతూ కార్మికులు కలిసి ఐక్యతతో నడుచుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలో వేములకొండ సంపత్‌ను రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. అలాగే హన్మకొండ జిల్లా కన్వీనర్‌గా మూలవీర నర్సింహులు జిల్లా కో కన్వీనర్‌లుగా బొంకూరి అయిలయ్య పూసల సంపత్, అంకమ్ రావు కాళేశ్వరం రాజేందర్, వంగాల సంపత్, తాటికాయల శంకర్, బుగులయ్య, రమేష్; అనిల్, సాంబయ్య అయిలయ్య చిన్ని, సంపత్ కనకయ్యగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




## వజ్రోత్సవ వేడుకల్లో కాలనీ వాసుల ర్యాలీ



ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 14, ప్రభాతవార్త:
స్వతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకల సందర్భంగా రామకృష్ణ కాలనీ, మంగా నిలయం అపార్ట్‌మెంట్ వాసులందరు కూడా ఆదివారం సామూహిక జాతీయ గీతాలాపన నిర్వహించారు. అనంతరం కాలనీలో జాతీయపతాకాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ ప్రెసిడెంట్ నరసింగరావు, సెక్రటరీ రాజ్‌కుమార్, కోశాధిపతి సతీస్, సార్జెంట్ రామశంకర్, డాక్టర్ సౌజన్య, డాక్టర్ ఫణీంద్రా, డాక్టర్ రామన్న, విజయ్‌కుమార్, హేమ, సరోజ, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతను నలుదిశలా చాటుదాం



శాయంపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త:
దేశభక్తి గుండెల్లో నింపుకుని జాతీయజెండాలను రెపరెపలాడిస్తూ జాతీయ సమైక్యతను దేశం నలుదిశలా చాటుదామని ఎస్ఐ ఇమ్మడి వీరభద్రరావు పిలుపునిచ్చారు. 75సంవత్సరాల స్వతంత్ర వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకుని దేశవ్యాప్తగా జరుపుకుంటున్న ఆజాది కా అమృత్ ఉత్సవాల్లో భాగంగా ఈనెల 16న మంగళవారం ఉదయం 11.30గంటలకు శాయంపేట మండల చౌరస్తాలో జాతీయ గీతాలాపన కార్యక్రమంను మండలస్థాయిలో నిర్వహించుటకు ప్రతీ పౌరుడు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, యువకులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు సహకరించాలన్నారు. ఈ జాతీయ గీతాలాపనను అన్ని గ్రామాల్లో ఒకేసమయంలో నిర్వహించాలని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, కులమతాలకు, పార్టీలకు అతీతంగా కేవలం గుండెనిండా దేశభక్తితో స్వతంత్ర పోరాటాల మహోజ్వల ఘటనలను స్మరించుకోవడానికి మాత్రమే పలు కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం నర్ణియించిందన్నారు. ఇందుల్లో చిన్నారులు, యువకులు, మహిళలు, విద్యార్థులు, క్రీడాకారులు, మేధావులు, సామాజిక కార్యకర్తలు అన్ని వర్గాల వారు ప్రతీ పౌరుడు తాము ఉన్నచోటే ఆ గ్రామంలో జరిగే గీతాలాపన కార్యక్రమంలో పాల్గొని దేశభక్తిని చాటి విజయవంతం చేయాలని ఎస్ ఇమ్మడి వీరభద్రరావు కోరారు.

## ఘనంగా 20వ డివిజన్ కార్పోరేటర్ జన్మదిన వేడుకలు

కాశిబుగ్గ, ఆగష్టు 14, ప్రభాతవార్త
స్టాండర్డ్ కమిటీ చైర్మన్ 20వ డివిజన్ కార్పోరేటర్ గుండేటి నరేందర్ జన్మదిన వేడుకలు కాశిబుగ్గలో మాజీ కార్పోరేటర్ బయ్యస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి పేదలకు పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ బయ్యస్వామి మాట్లాడుతూ నరేందర్ పేదల మనిషి అజాత శత్రువు డివిజన్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి డివిజన్‌ను మొదటి స్థానంలో ఉండాలని అహర్నిశలు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు రాజ్యలక్ష్మి రమేష్, వంశీ, కుసుమ సారంగపాణి,జాన్సన్, పాల్గొన్నారు.






## అలనాటి మహనీయుల త్యాగ ఫలమే స్వాతంత్ర్యం

నర్సంపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త

అలనాడు వారి కుటుంబాలను, ప్రాణాలను లెక్కచేయక మహనీయుల త్యాగఫలమే నేటి సా వ్వతంత్ర్య భారతదేశమని బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్వతంత్ర్య సమరయోదుల విగ్రహాలను శుభ్రం చేసి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి, వడ్డెపెల్లి నర్సింహరాములు, పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్,యువ నాయకులు గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి కొంపెల్లి రాజు, రామాంజనేయులు, పట్టణ ఉపాధ్యక్షులు మల్యాల సాంబమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, మహిళా జిల్లా ప్రధానకార్యదర్శి టి.ఉమా, ప్రతీజ్ఞసింగ్, విజయ్‌సింగ్, మల్యాల వంశీ, అచ్చ దయాకర్, బొల్లెపెల్లి నగేష్,రాయపురం హరీష్, రాయపురం దుర్గ, సంపంగి, వెంకటేష్, గూడెపు రంజిత్, ఆముదాల రమేష్, ఊరటి శ్రీకాంత్, అబ్బురబోయిన రాజు, వెంగ ప్రవీణ్, పబ్బ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లిలో.....

మండలంలోని భారతీయ జనతా పారీ ట ఆధ్వర్యంలో జాతీయ సమరయోదులను స్మరించుకునే కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు రేవూరి నర్సింహారెడ్డి అధ్యక్షతన మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో స్వాతంత్ర్యం సిద్దించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్



అంబేద్కర్‌తో పాటు స్వామి వివేకనంద విగ్రహాలకు పూలమాల వేసి ఆ మహనీయులను స్మరించుకున్నారు. మండలంలోని శనిగరం గ్రామంలో గల జాతిపిత మహాత్మగాంధీ విగ్రహానికి బిజెపి నాయకులు పూలమాల వేసి ఆ మహానుభావున్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ దేశ నాయకుల విగ్రహాలను నేడు శుద్ధి చేసి వారి ఘనతలను స్మరించుకోవడం సంతోషకరమన్నారు. ప్రతి పౌరుడు జాతీయ వాదాన్ని,భావాన్ని సమైఖ్యతను అలవర్చుకొని రాభోయే రోజుల్లో ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి బొట్ల పవన్, ఉపాధ్యక్షుడు మామిండ్ల ఐలయ్య, వేముల రాజు, గిరిజన మోర్చ అధ్యక్షుడు మాలోతు కరణ్‌కుమార్, సుక్క రాజేష్, మేడిపల్లి లక్ష్మణ్, పార్టీ సీనియర్ నాయకులు, హామ్‌సింగ్ రాజ్‌పురోహిత్, సారంగపాణి, బాలరాజు, కుమార్, వెంకటేశ్వర్లు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పెద్ది



ఖానాపురం, ఆగస్టు 14, ప్రభాతవార్త

75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకొని తలసేమియా చిన్నారుల కోసం యువ నేతాజీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఖానాపురం మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రారంభించారు. రాష్ట్రంలో తలసేమియా వ్యాదితో బాదపడుతున్న చిన్నారుల కోసం యువత స్వచ్చందంగా ముందుకు వచ్చిరక్తదానం చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం ఇప్పటి వరకు 83 సార్లు రక్తదానం చేసిన దంతాల శ్రీనాథ్ అదేవిధంగా 26 సార్లు రక్తదానం చేసి అశోక్‌నగర్ వాస్తవ్యులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు రామసహాయం ఉపేందర్‌రెడ్డిని ఎమ్మెల్యేతో శాలువాతో సత్కరించారు. రాష్ట్రంలో తలసేమియా వ్యాదితో బాదపడుతున్న చిన్నారుల కోసం యువత స్వచ్చందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఈసందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.అనంతరం ఇప్పటి వరకు 83 సార్లు రక్తదానం చేసిన దంతాల శ్రీనాద్, 26 సార్లు రక్తదానం చేసిన రామసహాయం ఉపేందర్‌రెడ్డిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం మండల వైస్ ఎంపిపి, స్థానిక సర్పంచ్ క్లస్టర్ బాధ్యులు ఫౌండేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోదులకు ఘన నివాళి



నెక్కొండ, ఆగస్టు 14, ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోదులకు మాజీ ఎంపిపి గటికి అజయ్‌కుమార్ ఘన నివాళి అర్పించారు. ఆదివారం 75 సంవత్సరాల భారతదేశ స్వాతంత్ర్య వజ్రత్సవాల సందర్భంగా భారత ప్రధాని నరేంద్రమోడి పిలుపు మేరకు మూడో రోజు కార్యక్రమాలలో భాగంగా నెక్కొండ మండల కేంద్రంలోని స్వాతంత్ర్య ఉద్యమ మహనీయులు డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని, మహాత్మగాంధీ విగ్రహాలను శుభ్రం చేసి పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీరంగం సంపత్, మాజీ వైస్ ఎంపిపి చల్ల నాగిరెడ్డి, వార్డు సభ్యులు తోట సాంబయ్య, బండారి రమేష్, ఉపాధ్యక్షులు మాచర్ల రాజు, మాచర్ల రఘు, కాసు మల్లికార్జున్‌రెడ్డి ఇటుకాల సంజీవ, యువజన నాయకలు దేవనబోయిన విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గిర్నిబావిలో ఘనంగా పోచమ్మ బోనాలు

దుగ్గొండి, ఆగస్టు 14, ప్రభాతవార్త

మండలంలోని గిర్నిబావిలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. చంద్రయ్యపల్లి, తొగర్రాయి, మహ్మదాపురం గ్రామాల్లో ఆదివారం మహిళలు ఉదయం గృహాలను శుభ్రం చేసి గ్రామాల్లో గ్రామదేవతకు, పాలాభిషేకం,, జాలాభిషేకం చేశారు. పిల్లాపాపలు చల్లంగా ఉండాలని వర్షాలు భాగా కురిసి చెరువులు సమృద్ధిగా నిండి రైతుల పంటలు బాగా పండాలని బోనాలు తలమీద పెట్టుకొని డప్పుచప్పుళ్లతో బయల్దేరి ఊరి చివర పోచమ్మ తల్లికి మొక్కులు అప్పచెప్పి దేవున్ని వేడుకున్నారు.

## బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో అమృత మహోత్సవ యాత్ర



నర్సంపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త

బ్రహ్మకుమారీస్ నర్సంపేట శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్యపు అమృత మహోత్సవ యాత్రను చాలా ఘనంగా నిర్వహించారు. ముందుగా బ్రహ్మకుమారీస్ కేంద్రంలో జగన్మోహన్‌రెడ్డి సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు, బ్రహ్మకుమారీస్ కల్పన, జాతీయ పథకాన్ని ఎగురవేసి ఆ తర్వాత సద్భావన శాంతి తిరంగా యాత్రను చాలా శోభాయమానంగా నిర్వహించారు. చిన్నారులు జాతిపిత గాంధీ రూపంలో, ఝాన్సీ లక్ష్మీబాయి రూపంలో భారతమాత రూపంలో జై జవాన్ రూపాంలోచక్కటి వేషదారణతో పాల్గొన్నారు. భారత్ మాతకీ జై అనే నినాదంతో మాదన్నపేట రోడ్డులో గల బ్రహ్మకుమారి సేవా కేంద్రం నుండి అంబేద్కర్ సెంటం మీదుగా వరంగల్ రోడ్డు సర్కిల్ మీదుగా మధ్య మధ్యలో జాతీయ గీతాన్ని ఆలపిస్తూ మళ్లీ తిరిగి బ్రహ్మకుమారీస్ కేంద్రాన్ని చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి అనిత, వాణి, వీర్లంగం, రాజమౌళి, ప్రసాద్, చక్రపాణి, వీరస్వామి, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నల్లబెల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్త




భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ఈ నెల 16 మంగళవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసే జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని స్థానిక ఎస్ఐ నార్లాపురం రాజారాం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ మంగళవారం ఉదయం 11గంటల 20 నిమిషాలకు ప్రజలంతా ఏ పనుల్లో ఉన్నా ఆగి ఉండాలని ఈ నేపథ్యంలో మొదటి సైరన్ మోగుతుందని దీంతో అందరు జాతీయ గీతాలాపనకు సిద్ధం కావాలన్నారు. 29 నిమిషాలకు స్థానిక బస్టాండ్ సెంటర్‌లో రెండో సైరన్ మోగుతుందని ఈ సమయంలో జాతీయ గీతాలాపన ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఇలాంటి మహత్తర కార్యక్రమంలో పాల్గొని మండల ప్రజలు దేశ భక్తిని చాటాలని దీంతో ఈ ఉత్సవం ముగుస్తుందన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన రేవూరి



నల్లబెల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్త

మండలంలోని హర్షనపల్లి శివారు బోల్లోనిపల్లి గ్రామానికి చెందిన పలకల గాల్‌రెడ్డి ఇటీవల మృతిచెందడంతో ఆ మృతుని కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. అనంతరం ఆ కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. వీరి వెంట పార్టీ మండల అధ్యక్షుడు రేవూరి నరసింహారెడ్డి, ప్రధానకార్యదర్శి బొట్ల పవన్, ఉపాధ్యక్షులు మామిండ్ల ఐలయ్య, వేముల రాజు, ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కక్కెర్ల చిన్న సమ్మయ్యగౌడ్, జిల్లా నాయకులు పాపయ్య, బోల్ల నారాయణ, మేర్గు శ్రీనివాస్, రత్నాకర్‌రెడ్డి, సారంగం, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమైన వీఆర్ఏల డిమండ్లను వెంటనే నెరవేర్చాలి



నర్సంపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త

న్యాయమైన వీఆర్ఏల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం 21 రోజులుగా నిరవదిక సమ్మె చేస్తున్న వీఆర్ఏల సమ్మెలో పాల్గొని వారికి సంగీభావం తెలపడం జరిగింది. వీఆర్ఏల సమ్మెకు నర్సంపేట బిజెపి తరుపున పూర్తి మద్దతుగా ఉంటానని హామి ఇచ్చారు. ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వస్తే సమ్మెలు, ధర్నాలు, రాస్తారోకోలు లేకుండా నా పాలన ఉంటదని అసెంబ్లీ సాక్షిగా చెప్పి 8 సంవత్సరాలు అవుతుంది. వీఆర్ఏలు కోరిన కోర్కెలు కాదు కుర్దు సీఎం చంద్రశేఖర్ ఇచ్చిన హామీలు మాత్రమే అమలు చేయాండని వీఆర్ఏలు అడుగుతున్నారన్నారు. అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాట తప్పిన కేసిఆర్‌ని తెలంగాణ సమాజం తెలంగాణ నుంచి మనం తప్పించాల్సిన సమయం వచ్చిందన్నారు.

# సమస్యలకు వలయంగా ఆశ్రమ పాఠశాలలు

**-పట్టించుకోని ఐటిడిఏ అధికారులు**

**-చెన్నబోయినపల్లి, కొడిశెల పాఠశాలల్లో సోలార్ లేదు, మరమ్మత్తుల మరుగుదొడ్లు**

**-శిథిలావస్థలో తాడ్వాయి బాలికల కళాశాల హాస్టల్ భవనం**

**-బురదమయంగా తాడ్వాయి ఆశ్రమ పాఠశాల ఆవరణ**

**-పట్టింపులేకుండా వ్యవరిహిస్తున్న విద్యశాఖ అధికారులు**

**-కలెక్టర్ సందర్శిస్తే సమస్యలు వెలుగులోకి ..**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

ఏజెన్సీ ప్రాంతమైన గిరిజనులు నివసిస్తున్న గ్రామాలలో గిరిజన విద్యార్థులు చదువుకునేందుకు నెలకొల్పిన ఆశ్రమ పాఠశాలలు సమస్యలకు నిలయంగా మారాయి. ములుగు జిల్లాలోని ఏటూరునాగారంలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఐటిడిఏ ఉన్నప్పటికి ఆశ్రమ పాఠశాల నిర్వహణపై పట్టించుకోకపోవడంతో సమస్యల నిలయాలుగా మారాయని ఆరోపణలు వచ్చి ఉన్నాయి. చెన్నబోయినపల్లి ఆశ్రమ పాఠశాలలో విద్యాభివృద్ధి ప్రగతి చెందుతున్నప్పటికి మరుగుదొడ్లు మరమ్మత్తులలో ఉన్నాయని, పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఈ సమస్యను పలు దఫాలుగా విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళారు. అయినప్పటికి ఫలితం లేకుండా పోయింది. ఇదిలా ఉండగా విద్యార్థులు చల్లాటి నీళ్లతో స్నానాలు చేయకుండా నీళ్ళను వేడిచేసేందుకు సోలార్ దీపాలను ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ ఐటిడిఏ అధికారులు ఏర్పాటు చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. తాడ్వాయి మండలంలోని కొడిశెల ఆశ్రమ పాఠశాలలో చేతిపంపు లేదని, త్రాగునీటికి ఇబ్బందులు కలుగుతున్నాయని, మరుగుదొడ్లు, మరమ్మత్తులకు చేరుకున్నాయని, భవనంపై కప్పు శిథిలావస్థకు చేరిందని, విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రధానోపాధ్యాయులు, వార్డెన్ ఐటిడిఏ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకుని వెళ్ళారు. అయినప్పటికి సమస్యను పరిష్కరించిన దాఖలాలు లేవు. ఇదిలా ఉండగా ..... తాడ్వాయి మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల ఆవరణం అంతా మరమ్మత్తులు చేపట్టకపోవడంతో కుండపోత వర్షాలకు బురదమయంగా మారింది. బాలికలు అవస్థలు పడుతున్నారని, ఇటీవల నిర్వహించిన స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను ఆశ్రమ పాఠశాలలో నిర్వహిస్తుండగా తహసిల్దార్, ఎంపీడీవో ఆవరణ పరిశీలన చూశారు. బురదమయంగా మారింది ఏమిటని ముక్కున వ్రేలేసుకున్నారు. ఈ పాఠశాల పక్కనే గల కళాశాల భవనం శిథిలావస్థకు చేరింది. పైకప్పు భవనం అంతా సిమెంట్ పెళ్ళలన్ని కింద రాలుతున్నాయి. హాస్టల్‌లో చదువుకునే బాలికలకు ఇబ్బంది కరంగా ఉన్నాయని బాలికలు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సందర్శిస్తే సమస్యలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.





## ఏజెన్సీలో బోనాల పండుగ ...!!

**-ఊరూర పోచమ్మకు భక్తులు తనివితీరా మొక్కలు**

**-ఆలయాల్లో మహిళలు భక్తి శ్రద్ధలతో శ్రావణమాసం పూజలు**

**-ఇంటిల్లిపాది చల్లాంగ ఉండాలని గ్రామదేవతకు పూజలు**

**-ఈ నెల 30 వరకు శ్రావణమాసం వ్రతాలు**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

ఏజెన్సీ ప్రాంతమైన తాడ్వాయిలో తెలంగాణ ప్రజలకు ఇష్టదైవమైన బోనాల పండుగను ఆదివారం రోజు ప్రారంభించారు. తాడ్వాయి మండలంలోని కాటాపురం ఏరియాలో ధమరవాయి, తంబాపురం, గంగారం, బీరెల్లి, నర్సాపురం, రంగాపురం, మేడారం ఏరియాలో నర్లాపురం, కాల్వపెల్లి, ఊరట్టం గ్రామాలలో భక్తులు అన్ని వర్గాల ప్రజలు గ్రామదేవతలైన పోచమ్మకు మొక్కుబడులు చెల్లించారు. శ్రావణమాసంలో ఎలాంటి వ్యాధులు కలుగకుండా ఇంటిల్లిపాదిలి చల్లాంగ చూడాలని పూజలు చేశారు. కొబ్బరికాయలు కొట్టి కోళ్ళను బలిచ్చారు. ఇదిలా ఉండగా ఆగస్టు మాస ఆరంభంలో శ్రావణమాసం పూజలు ప్రారంభం అయ్యాయి. ఊరూర్లో ఆలయాల్లో మహిళా భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఇండ్లలో వ్రతాలు చేస్తూ తమ భక్తి శ్రద్ధలను చాటుకున్నారు. ఆగష్టు మొదటి వారం నుండి 30వ తారీఖు వరకు నెల రోజులు శ్రావణమాసం పూజలు ఉంటాయని మహిళా భక్తులు తెలిపారు. గ్రామాలలోని శివాలయాలు, రామాలయాలు భక్తులతోటి కిటకిటలాడాయి. శ్రావణమాసం ఆరంభంలో ఏజెన్సీ గ్రామాలలో ఎన్నడూ లేని విధంగా శ్రావణమాసం వ్రతాలు నిర్వహించారు. ఆర్లాపురంలోని అన్ని వర్గాల ప్రజలు బోనాలు నెత్తిన పెట్టుకుని డప్పు చప్పుళ్ళతో ఊరేగింపుగా వెళ్ళి పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు.



## గణపతి ఉత్సవ కమిటీ ఎన్నిక

*ఏటూర్‌నాగారం, ఆగస్టు 11, ప్రభాతవార్త :*

ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోగల శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో ఈనెల 31వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గణపతి నవరాత్రుల సందర్భంగా గణపతి ఉత్సవ కమిటీ ఎన్నిక ఆదివారం నిర్వహించడం జరిగింది. కమిటీ అధ్యక్షుడుగా గడ్డం మహేష్, ప్రధాన కార్యదర్శిగా బలభద్ర నాగశివుడులను ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్య క్షులుగా బాల్య రాజేష్, బూరా సునీల్,కోశాధికారిగా వెల్దండి నరేష్, ఉప కోశాధికారిగా తౌటం కోటి, ప్రచార కార్యదర్శిగా కొండాయి చిన్ని, అందె రాజేష్, సంస్కృతిక కార్యదర్శులుగా తౌటం రాజేష్, విక్కీ, సాంబ శివుడు, సంతోష్‌లు కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నిక అనంతరం గణేష్ ఉత్సక కమిటీ అధ్యక్షులు గడ్డం మహేష్ మాట్లాడుతూ గణపతి నవరాత్రులను అంగ రంగ వైభంగా నిర్వహించే విధంగా కృషి చేస్తామని, అందుకోసం ఏర్పాట్లను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాలయం కమిటీ చైర్మన్ సప్పిడి రాము, కోశాధికారి అలువాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కుమ్మరి వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ పోగుల లక్ష్మీనారాయణ, గ్రామస్థులు ఇర్స వడ్ల జగన్, తాళ్లపెల్లి నర్సింహులు, గడ్డం కొండల్, బాల్య ప్రసాద్, కోట శ్రీను, గాదె సతీష్, కొండాయి చిన్ని, గడ్డం సతీష్, రాము తదితరులు పాల్గొన్నారు.



## ములుగు వార్త

## శ్రీజకు టీఆర్ఎస్ నాయకులు ఆశీస్సులు

*ములుగు, ఆగస్టు 14, ప్రభాతవార్త :*

ములుగు మండలంలోని మల్లంపల్లి శివం గార్డెన్‌లో చందా



చక్రపాణి-సంధ్య దంపతుల కుమార్తె శ్రీజకు నూతన వస్త్ర పుష్పలంకరణ కార్యక్రమం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వెంకటాపూర్ టిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మాడ్గుల రమేష్, ఎంపీటీసీ పోశాల వీరమల్లు, మాజీ సర్పంచ్ సాద యాదగిరి, రైతు బంధు సమితి మండల కమటి సభ్యులు అజ్మీర ప్రమీల శ్రీనివాస్ నాయక్, పాపయ్య పల్లె టిఆర్ఎస్ గ్రామ కమిటి అధ్యక్షులు సూత్ర కరా ణకర్, సీనియర్ నాయకులు బోడ రాములు, సబ్బాని రాంచందర్, భద్రయ్య లతో పాటు పలువురు చిన్నారిని ఆశీర్వదించారు.

## సామ్యవాద గొంతుక సర్ధార్ పాపన్న

*చిన్నగూడూరు, ఆగస్టు 14, ప్రభాతవార్త:*

హక్కుల సాధన కోసం ప్రజల గొంతుకగా సర్ధార్ పాపన్న చేసిన ఉద్యమ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని గోపా జిల్లా అధ్యక్షులు



కుర్రా శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల క్రితమే గౌడ వృత్తిని చేపట్టిన సర్వాయి పాపన్న గత పాలకుల నిరంకుశత్వంపై ఉద్యమం చేపట్టడం జరిగిందని, పీడిత ప్రజలను ఏకం చేసి హక్కులను సాధించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు కొమురెల్లి, నాయకులు గాడిపల్లి అనిల్, యాకన్న, రమేష్, నరేష్, సతీష్, రవీందర్, మల్లేష్, అంబరీష, ప్రవీణ్, లాలయ్య, రాము, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రావణ మాసం బోనాల పండుగ

*కేసముద్రం, ఆగస్టు 14, ప్రభాతవార్త:*

మండలంలోని వెంకటగిరి గ్రామంలో ఏడాది క్రితం బద్ది పోచమ్మ ఆలయాన్ని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణ రావు తన స్వంత ఖర్చులతో నిర్మించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరక్టర్ మర్రి రంగారావు, సర్పంచ్ మాదారపు సత్యనారాయణ, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ట్స్ కళాశాల డిగ్రీసెమిస్టర్ ఫలితాలు వెల్లడి



**ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త:**
హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల డిగ్రీ బీఏ,బీకాం, బీఎస్సీ 2,4,6సెమిస్టర్ పరీక్షల ఫలితాలను ఆదివారం కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్న అయిలయ్య కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య మల్లారెడ్డి ఫలితాలను విడుదల చేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ఆచార్య ఐలయ్య మాట్లాడుతూ జూన్,జూలైలో నిర్వహించిన పరీక్షలు పూర్తయిన తరువాత కేవలం 16రోజుల్లోనే పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్షల ఫలితాల్లో బీఏ సెకండ్‌సెమిస్టర్ మొత్తం 380మంది పరీక్షరాయగా 201ఉత్తీర్ణత సాధించగా (52.90)శాతం పాస్ అయినట్లు తెలిపారు. బీకాం విభాగంలో మొత్తం 214మంది పరీక్ష రాయగా 119మంది ఉత్తీర్ణత సాధించగా (55.60)శాతం, అదేవిధంగా బీఎస్సీ విభాగంలో మొత్తం 988మంది పరీక్షరాయగా 533మంది(53.95)శాతం పాస్ అయినట్లు తెలిపారు. బీఏ విభాగంలో నాల్గవ సెమిస్టర్ పరీక్షలలో మొత్తం 290మంది పరీక్షకు హాజరు కాగా 194మంది ఉత్తీర్ణత సాధించగా (66.89)శాతం పాస్ అయినట్లు, బీకాం విభాగంలో మొత్తం 178మంది పరీక్షరాయగా 123మంది ఉత్తీర్ణత సాధించగా (66.89)శాతం పాస్ అయినట్లు, బీఎస్సీ విభాగంలో మొత్తం 850మంది పరీక్షకు హాజరుకాగా 580మంది పాస్‌కాగా, (68.23)శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఆరవ సెమిస్టర్ బీఏ విభాగంలో మొత్తం 245మంది పరీక్షకు హాజరుకాగా 209మంది ఉత్తీర్ణత సాధించగా (85.30)శాతం పాస్ అయినారు. బీకాం విభాగంలో మొత్తం169మంది పరీక్షరాయగా 142మంది ఉత్తీర్ణత సాధించగా (84.20)శాతం పాస్ అయ్యారని, బీఎస్సీ విభాగంలో 729మంది పరీక్షకు హాజరు కాగా 643మంది ఉత్తీర్ణత సాధించగా (88.20)శాతం పాస్ అయినట్లు ప్రిన్సిపల్‌పేర్కొన్నారు. ఈ పరీక్షల పలితాల వెల్లడి నాటినుంచి పదిరోజుల లోపు రీవాల్యుయేషన్ కోంస దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, సహాయక రిజిష్టర్ కిష్టయ్య, పరీక్షల విభాగం కంట్రోలర్ డాక్టర్ రాజు, డాక్టర్ గిరిప్రసాద్, అధ్యాపకులు డాక్టర్ కర్ణాకర్‌రావు, డాక్టర్ లింగయ్య, డాక్టర్ సురేష్, డాక్టర్ పుల్ల రమేష్, డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ లక్ష్మారెడ్డి, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ స్వామి శాడ తదితరులు పాల్గొన్నారు.

# సుద్ద ముక్కపై జాతీయ చిహ్నం





**నర్సంపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తమ కళాకారునికి అవార్డు అందుకున్న నర్సంపేటకు చెందిన మైక్రో ఆర్టిస్ట్ శ్రీరామోజు జయకుమార్ 75వ భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకొని చాక్‌పీస్‌పై అద్భుతమైన కళాకండాన్ని ఆవిష్కరించారు. జాతీయ చిహ్నంలోని నాలుగు సింహాలను, బెల్ ఆకారంలో లోటస్ గద్దెపై అశోకచక్రం గుర్రం, ఎద్దు, ఎనుగును, చెక్కాడు అంతే కాకుండా జాతీయ జెండాను చిత్రించి దేవనాగరి లిపిలో సత్యమేవా జయతే అనే అక్షరాలతో 75 అజాదీకా అమృత్ మహోత్సవ్ అనే ఆంగ్ల అక్షరాలను లిఖించాడు. ఈ సందర్భంగా జయకుమార్ మాట్లాడుతూ నేట తరానికి స్వాతంత్ర్య ఉద్యమం యొక్క ఆవశ్యకతను తెలియజేయడానికి ఈ వజ్రోత్సవ వేడుకలు ఎంతో గాని ఉపయోగ పడుతాయని దేశంలోని యువతలో దేశభక్తిని పెంపొందించేందుకు ఈ కళాకండాన్ని రూపొందించినట్లు జయకుమార్ తెలిపారు.

## టీఎన్‌జీఓస్ కాలనీ ఫేజ్2లో

# ఘనంగా పోచమ్మబోనాలు

**వరంగల్, ఆగష్టు 14, ప్రభాతవార్త**
శ్రావణమాసం సందర్భంగా నగరంలోని టీఎన్‌జీఓస్ కాలనీలో ఆదివారం పోచమ్మ గుడిలో ఘనంగా యాటతో పాటు పోచమ్మ బోనాలను నిర్వహించారు. స్థానిక కార్పోరేటర్ సిరంగి సునీల్ కుమార్ శ్రావణ మాసం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీఎన్‌జీఓస్ కాలనీ, చుట్టపక్కల గల కాలనీలలోని భక్తులు అనేక మంది అమ్మవారికి బోనాలను సమర్పించారు. అమ్మవారి కృపతో కాలనీ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పోచమ్మతల్లిని వేడుకున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందిస్తామని, ప్రతి సంవత్సరం సంతోషంగా భక్తులు చెల్లించుకునేలా అమ్మవారి కృప భక్తులకు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు రామ్‌రెడ్డి కోశాధికారి రాచర్ల కిరణ్, సభ్యులు కృష్ణారెడ్డి, రమేష్ శ్రీధర్ సింగ్, శ్రీధర్ రెడ్డి, బొమ్మర రమేష్, సదాశివరెడ్డి, సతీష్ రెడ్డి రాజుగౌడ్, లక్ష్మారెడ్డి రాజు నాయక్, సంపేట రాఘవులు, ఎల్ శ్రీధర్ రెడ్డి, సదానందం సురేష్, వాస్‌దేవరావు, శ్రవణ్ కుమార్, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# జెండా ఎత్తిన చిన్నోడు

## ఇంటిపై నేనే జెండా ఎగురేస్తాను

**ఖిలావరంగల్, ఆగష్టు 14, ప్రభాతవార్త**



భారతదేశం 75వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న వేళ చిన్నారుల నుంచి వృద్ధుల వరకు జాతీయ జెండా ఎత్తి గర్వంగా బారత్ మాతాకీ జై అంటూ ప్రతిధ్వనిస్తున్నారు. 75 వజ్రోత్సవ వేల ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండా ఎగరేయాలని ప్రభుత్వ సూచనలు అందరూ పాటిస్తున్నారు. దీనికి తోడు ఇంటింటికి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఆదివారం 34వ డివిజన్ శివానగర్ చెందిన 5 సంవత్సరాల అగస్త్య అనే చిన్నోడు నాకు జెండా కావాలి అని మారం చేయగా తల్లిదండ్రులు జాతీయ జెండాను అందించగా జెండా ఎత్తి పట్టుకొని భారత్ మాతాకీ జై అంటూ నినదించాడు. మన ఇంటిపైనేనే జెండా ఎగరేస్తాను అని ప్రతిన బూనినాడు చిన్నారి అగస్త్య స్థానిక వందన హైస్కూల్‌లో ఎల్కేజీ విద్యను అభ్యసిస్తున్నాడు చిన్నోడి దేశభక్తిని చూసి ప్రతి ఒక్కరు అగస్త్యను అభినందించారు.

# జిల్లా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త**
నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని నేడు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వర్షాకాలంలో వచ్చేటువంటి సీజనల్ వ్యాధుల పట్ల ఆసుపత్రిలో వైద్యులు అందిస్తున్నటువంటి వైద్య సేవలను,నైరాలజీ ల్యాబ్, ఆసుపత్రి సిబ్బంది, తాలూకా రికార్డులను పర్యవేక్షించారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి ముఖాముఖి మాట్లాడి అక్కడి స్థితిగతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖచే నిర్వహించబడే అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడానికి ఆరోగ్యశాఖ మంత్రివర్యులు హరీష్‌రావు గతలో నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు హామి ఇవ్వడం జరిగింది. కరోనాకి సంబంధించి ఆర్‌టిపిసిఆర్ టెస్ట్ ఉచితంగా నర్సంపేట నియోజకవర్గంలో రాభోయే 15 రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. అలాగే 57 రకాల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించేటువంటి తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్‌ను మరో మూడు నెలల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. హాస్పిటల్ డ్యూటీ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఎమ్మెల్యే వెంట ఆసుపత్రి సూపరిండెంట్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఉన్న మోడల్ మార్కెట్‌ను సందర్శించిన జేఏసీ నాయకులు

### మద్యానికి..గంజాయికి అడ్డాగా జనగామ మోడల్ మార్కెట్..!

### మూడేళ్లు ముగుస్తున్నా పూర్తికాని నిర్మాణం..!!

### ఇసుకబదులు బూడిదతో నిర్మాణం

**జనగామ, ఆగస్టు14, ప్రభాతవార్త:**
జనగామ జిల్లాకేంద్రంలో ప్రభుత్వ మోడల్ మార్కెట్‌కు శంకుస్థాపన చేసి దాదాపు మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు పూర్తి చేయకపోవడం సిగ్గుచేటని, నాణ్యత లేకుండా పనులు జరుగుతున్నా మున్సిపల్ సిబ్బంది పట్టించుకోవడం లేదని జనగామ జిల్లా జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు విమర్శించారు.

ఆదివారంజనగామ జిల్లా జేఏసీ నాయకులు అసంపూర్తిగా ఉన్న మోడల్ మార్కెట్‌ను సందర్శించి మోడల్ మార్కెట్ ఆలస్యం కావడంపట్ల నిరసన వ్యక్తంచేశారు. జేఏసీ నాయకులు గన్నుకార్తిక్, ఆసర్ల సుభాష్ మాట్లాడుతూ జనగామ అధికారులు కాంట్రాక్టర్ల లంచాలకు కొమ్ముకాసి నాసిరకం పనులు జరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పూర్తిగా నాణ్యత లేకుండా నిర్మాణం చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని జేఏసీ నాయకులు డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు తుంగ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ భక్తిని చాటేలా ఘనంగా వజ్రోత్సవాలు

**పరకాల, ఆగస్టు 14,ప్రభాతవార్త**
దేశభక్తిని ద్విగుణీకృతం చేసేలా స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలను జరుపుకోవడం సతోషంగా ఉందని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి సారంగపాణి పేర్కొన్నారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి బయటుదేరి జాతీయ రహదారి గుండా వార్డుల్లో తిరంగా యాత్రలో భాగంగా జాతీయ పథకాన్ని పట్టుకొని దేశభక్తికి సంబందించిన నినాదాలు ఇస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున వజ్రోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు దేశంలో ఎవ్వరు అమలు చేయలేని విధంగా పుట్టిన నాటి నుంచి పెద్దయ్యే వరకు కుటుంబ పెద్దల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్, రైతుబంధు, రైతుభీమా, రైతులకోసం దళిత బందు, వృద్దులకు వితంతువులకు ఒంటరి మహిళలకు పింఛన్లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలు ఇచ్చి ఆదుకున్న మహీయుడని అన్నారు. దేశానికి మహనీయులు స్వాతంత్ర్యం తెచ్చినట్లే తెలంగాణకు స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహనీయుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఆయన పాలనలో పని చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఒక్కసారి చెబితే ఏకలవ్య శిష్యునిలా ఆయన్ని ఆదర్శంగా తీసుకొని అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, టిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఘనంగా అజాదిక అమృత్ మహోత్సవ వేడుకలు....

అజాదిక అమృత్ మహోత్సవ 75 సంవత్సరాల స్వాత ంత్ర్య భారత వేడుకల సందర్భంగా ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా స్వాతంత్ర్య భారత దినోత్సవంలో భాగంగా తిరంగ జెండా ర్యాలీ నిర్వహించినట్లు పేర్కొన్నారు.జాతీయ జెండా తీసుకున్నవారందరు ఇంటిపై తప్పకుండా ఎగురవేసి భారత దేశ కీర్తిని దశదిశలా చాటాలని వారు ప్రజలను కోరారు. అనేక మంది ప్రాణాలను త్యాగం చేసి అనేక కష్టాలను ఓర్చుకొని బ్రిటీష్ సంకెళ్లను తెంచుకొని సంపాదించుకున్న మన స్వతంత్రానికి గుర్తుగా మన జాతీయ జెండాను ప్రతి ఇంటిపై ఎగురవేసి ప్రతి పౌరుడు దేశభక్తిని ప్రదర్శించేలా జాతీయ జెండాను ఎగురవేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లంకి శోభారాణి, గందె శిరీష, తోడుపునూరి స్వప్న, సూర్యదేవర స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

## ఐఎంఏ మెడికల్ విద్యార్థుల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు

### ఫ్రీడం రన్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన నగర మేయర్ గుండు సుధారాణి



పోచమ్మమైదానం, ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం స్వాతంత్ర్య భాతర వజ్రోత్స వాలను పురస్కరించుకొని కాకతీయ మెడికల్ కాలేజీ నుంచి పబ్లిక్ గార్డెన్ వరకు ఐఎంఏ, మెడికల్ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రీడమ్ ర్యాలీ కార్యక్రమాన్ని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి జెండా ఊపి ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను త్యాగం చేశారని ఆ మహానీయులను మర్చిపోకుండా వారిని స్మరించుకుంటూ ఈ వజ్రోత్స వ వేడుకలను విజయవంతం చేయాలని, ప్రతి ఇంటిపై జెండా ఎగురవేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ నల్ల సురేందర్‌రెడ్డి, వరంగల్ బ్రాంచ్ కార్యదర్శి డాక్టర్ నాగార్జున రెడ్డి, కేఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్, ఐఎంఏ ప్రతినిధులు డాక్టర్ బందెల మోహన్ రావు, డాక్టర్ పిల్లి సాంబశివరావు, డాక్టర్ అశోక్ రెడ్డి, డాక్టర్ మల్లేశం, కేఎంసీ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ తుమ్మ ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ నాగేంద్ర బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజమణి, మెడికల్ నర్సింగ్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కమేళాను తనిఖీ చేసిన మేయర్ గుండు సుధారాణి



వరంగల్, ఆగష్టు 14, ప్రభాతవార్త

వరంగల్ నగరంలోని లక్ష్మీపూర్‌లో గల కమేళాను వరంగల్ నగరమేయర్ గుండు సుధారాణి ఆదివారం ఆకస్మిక తనిఖీ చేసి జంతు వధ రిజిస్టర్లను పరిశీలించారు. వధించే జంతువులకు ధృవీకరణ సిక్కా ఖచ్చితంగా (స్టాంప్) వేసిన తదుపరి వధించాలని, సంబంధిత అధికారులు నిత్య పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఆరోగ్యంగా ఉన్న జీవాల మాంసాన్నే విక్రయించాలని, ఇతర ప్రాంతాల్లో జంతువులను వదించిన మాంసాన్ని అమ్మితే జరిమానాలు విధించాలని అవసరం అయితే శాఖాపరమైన కేసులు నమోదు చేయలని హెచ్చరించారు. కమేళా పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉండేలాచూడాలని స్థానిక కార్పోరేషన్ సిబ్బందికి సూచించారు.

## ప్రతి ఒక్క భారతీయుడు దేశభక్తిని గుండెలో నింపుకోవాలి

### ఇంతేజార్ ఇన్స్పెక్టర్ డి.మల్లేశ్ యాదవ్

### వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి.బాబులాల్

వరంగల్ క్రైం, ఆగష్టు 14, ప్రభాతవార్త

ప్రతి ఒక్క భారతీయ యువత ప్రజలు దేశభక్తిని గుండెల్లో నిలుపుకోవాలని ఇంతేజార్ ఇన్స్పెక్టర్ డి.మల్లేష్ యాదవ్ వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి.బాబులాల్‌అన్నారు. ఆజాదీకా అమృత్‌మహోత్సవ్ వజ్రోత్సవాల్లో భాగంగా ఆదివారం పోచమ్మమైదాన్ సిగ్నల్ వద్ద వాహనదారులు, ప్రయాణికులను నిలిపి జాతీయ గీతాన్ని ఆలపించి దేశ భక్తిని పెంపొందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఇచ్చిన పిలుపు మేరకు స్వచ్ఛందంగా ప్రయాణికులు వాహనదారులు వచ్చి జాతీయ గీతాన్ని ఆలపించి వారి దేశభక్తిని చాటడం అభినందనీయమన్నారు. వజ్రోత్సవాల్లో భాగంగా జాతీయ జెండ విషయంలో గౌరవ మర్యాదలను ఆచరించాలన్నారు. ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా చట్ట ప్రకారం జెండాలోని కాషాయవర్ణం పైకి వచ్చేలా జెండాను ఎగరవేయాలని వీధుల్లో ఎగరవేసేటప్పుడు జాతీయ జెండాకు సమానంగా ఎత్తులో గాని ఏ విధమైన ఇతర జెండాలు ఉండకూడదు జాగ్రత్త వహించాలని జాతీయ జెండా మీద ఏ విధమైన వ్రాతలు సంతకాలు ఉండకుండా చూసుకోవాలన్నారు. జెండాను ఇష్టం వచ్చినట్లు మలవటం నలపటం చేయకుండా, జెండాను ఎప్పుడూ నిలువుగానే ఎగరేయాలని అడ్డదిడ్డంగా కర్రలకు విద్యుత్ స్థంబాలకు కట్టకూడదని, ఉద్దేశపూర్వకంగా జెండాను అగౌరవపర్చడం చట్ట ప్రకారం నేరమన్నారు. నగర పౌరులంతా ఈ విషయాలను గుర్తు పెట్టుకోవాలని జెండా పండగను బాధ్యతతో సంతోషంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న మేయర్



మామునూర్, ఆగష్టు 14, ప్రభాతవార్త

ఖిలావరంగల్ మండలం రంగశాయిపేటలో ఆదివారం ఆర్టీవో ఆఫీసర్ టీచర్స్ కాలనీలో గోర్ బంజార సంఘం వారి ఆధ్వర్యంలో జరిగిన తీజ్ ఉత్సవాల్లో గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం గిరిజన సంస్కృతికి ప్రతీకగా నిలుస్తున్న గిరిజన జీవన శైలిని సాంప్రదాయాలను విలువలను తీజ్ ఉత్సవాల రూపంలో సమాజానికి సాటి చెప్తున్న ఇలాంటి ఉత్సవాలలో మీ అందరి సమక్షంలో పాల్గొనడం సంతోషంగా ఉందని నగర మేయర్ గుండు సుధారాణి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్, గోర్ బంజార సంఘం గౌరవ అధ్యక్షులు గుగులోతు రామునాయక్, అధ్యక్షులు అజ్మీరా హరిసింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శి గుగులోతు విజయ్ నాయక్, కోశాధికారి ధరావత్ నాయక్, బానోతు వెంకన్న నాయక్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పోచమ్మ బోనాలు, తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరూరి

మామునూర్, ఆగష్టు 14, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్43వ డివిజన్‌లోని రామ్‌గోపాలపురంలో జరిగిన పోచమ్మ బోనాలకు ముఖ్య అతిథిగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేష్ హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం టీచర్స్ కాలనీలోని తీజ్ పండుగ ఉత్స వాల్లో పాలొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్, టీఆర్ఎస్ నాయకులు డివిజన్ అధ్యక్షులు అక్కపల్లి స్పందన్ గౌడ్ కార్యదర్శి నోముల హనుమాన్ రెడ్డి, మాజీ సర్పంచ్ పోషణ సదానందం, డివిజన్ నాయకులు దోమ రమేష్, పీఏసీ డైరెక్టర్ నోముల షణ్ముఖ రెడ్డి, మైనార్టీ డివిజన్ నాయకులు ఎండీ జాఫర్, డివిజన్ యూత్ అధ్యక్షులు జన్ను భరత్, స్థానిక నాయకులు, ప్రజలు మహిళలు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

భీమదేవరపల్లి, ఆగష్టు 14, ప్రభాతవార్త

మేజర్ గ్రామపంచాయితీ ముల్కనూర్‌లో మృతుల కుటుంబాలనుమాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గుడికందుల అశోక్, గొల్లపల్లి వీరభద్రయ్య, బండారి మల్లేశం మృతికి సంబంధించిన కుటుంబ సభ్యులను తెలుసుకుని పరామర్శించి అండగా ఉన్నాని మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి ధైర్యాన్నిచ్చి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంగ రామచంద్రం గుడికందుల శంకరయ్య దొంగల చిన్న వెంకటరాజు కూకట్ల రాజయ్య ఆదరి రవి కొడకండ్ల సుదర్శన్ రెడ్డి గుడికందుల మోహన్ పాల్గొన్నారు.



## కార్యకర్తలే టీఆర్ఎస్ బలం... వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటాం



### ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

ఖిలావరంగల్, ఆగష్టు 14, ప్రభాతవార్త

37వ డివిజన్ బుడిగజంగాల కాలనీ, మొయిన్‌పుర కాలనీలలో బీజేపీ, ఇతర పార్టీలకు చెందిన యువకులు స్థానిక కార్పోరేటర్ బోగి సువర్ణ సురేష్, టీఆర్ఎస్ నాయకులు ఫిరోజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ వరంగల్‌ను అభివృద్ధి చేసింది టీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని అన్నారు. టీఆర్ఎస్ పాలనలో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మంత్రి కేటీఆర్ మార్గనిర్దేశనంలో నియోజకవర్గం అద్భుతంగా ప్రగతి సాధిస్తుందన్నారు. ప్రభుత్వం లబ్ధిదారులకు కొత్త పించన్లు త్వరలో అందజేయనుందన్నారు. స్థానికంగా ఉన్న మారమ్మ గుడి నిర్మాణం చేపట్టబోతున్నామని, టీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధిని చూసి యువత పార్టీలో చేరుతున్నారని, ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. బుడిగజంగాల, మొయిన్‌పుర యూత్ 50 మంది పార్టీలో చేరారు అనంతరం కాలనీలో ఐమాస్ట్ లైట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారికి సహపంక్తీ భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు సంగరబోయిన విజయ్,, స్థానిక నాయకులు పస్తాం బిక్షపతి, తూర్పాటి రాజారాం, ఎల్లయ్య, చంద్రయ్య, సంపత్, ఏలియా, డివిజన్ యూత్ ప్రెసిడెంట్ నలిగంటి అభిషేక్, చిన్నీ ఎల్లయ్య చంద్రయ్య హరినాథ్, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# ఎస్‌బీఐ బ్యాంకులో ఫోటో ఎగ్జిబిషన్

జనగామ టౌన్, ఆగస్టు14, ప్రభాతవార్త: స్వాతంత్రం వచ్చి 75సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఆజాదిక అమృత మహోత్సవాల్లో భాగంగా జనగామ జిల్లాకేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకులో ఫోటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసినట్లు జనగామ బ్రాంచ్ మేనేజర్ శిరీష తెలిపారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య హాజరై ఫోటో ఎగ్జిబిషన్‌ను ఎస్‌బీఐ మేనేజర్‌శిరీషతో కలిసి ప్రారంభించి తిలకించారు. ఈసందర్భంగా బ్యాంక్ మేనేజర్ శిరీష మాట్లాడుతూ వేడుకల్లో భాగంగా రిమెంబర్ డేగా నిర్వహిస్తుండటంతోపాటు ఎస్‌బీఐ బ్యాంకు స్థాపించి 75సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున అందులో భాగంగా ఆదివారం రిమెంబర్‌డేగా నిర్వహించుకోవాలని ప్రధాని మోదీ ఆదేశాల మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈరోజు జనగామ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత విభజన జరిగిన విధానం, పోరాటం చేసిన తీరును ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన బ్యాంకులలో దేశవ్యాప్తంగా వెయ్యిబ్యాంకులు ఉండగా మన తెలంగాణలో మాత్రం 19బ్యాంకులు మాత్రమే ఉన్నాయి. అందులో మన జనగామ బ్యాంకు ఫోటో ఎగ్జిబిషన్‌కు ఎంపిక కావడం ఎంతో అదృష్టమని, శుభసూచకమని మేనేజర్ శిరీష సంతోషం వ్యక్తంచేశారు.





## పోచమ్మ గుడి నిర్మాణం విగ్రహ ప్రతిష్ఠ



పాలకుర్తి, ఆగస్టు14, ప్రభాతవార్త: మండలంలోని ఎల్లరాయిని తొర్రూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ గుడిలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన ఆదివారం వేదమంత్రాలు ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించారు. సాయంత్రం గ్రామంలోని ప్రజలందరూ బోనాలతో తరలివచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అన్ని చర్యలు చేపట్టారు. ఈసందర్భంగా గ్రామసర్పంచ్ నాయిని మల్లారెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల దాతల సహాయ సహకారంతో గుడినిర్మాణం చేపట్టి విగ్రహ ప్రతిష్ఠ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సోమనర్సయ్య, వార్డుసభ్యులు, కమిటీ సభ్యులు కడుదూరి ప్రభాకర్, మల్లేశ్, కత్తుల రాజు, బక్కయ్య, కుమార్, అశోక్, ఎల్లయ్య, అబ్బయ్య, ఎంపీటీసీ కౌసల్య, మాజీ ఎంపీటీసీ చిదురాల ధనుంజయ దేశ గురువు ధనుంజయరెడ్డి, యాకస్వామి, కృష్ణమూర్తి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వజ్రోత్సవాల సందర్భంగా క్రీడలు ప్రారంభం



లింగాలఘణపురం, ఆగస్టు14, ప్రభాతవార్త: లింగాలఘణపురం , నెల్లుట్ల గ్రామంలోని గ్రామీణ క్రీడాప్రాంగణంలో వజ్రోత్సవాల సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ ఫణికుమార్ ఆధ్వర్యంలో జరిగిన క్రీడాపోటీలను జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు, జనగామ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు చిట్ల ఉపేందర్‌రెడ్డి ప్రారంభించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలను నిర్వహించారు. ఈ క్రీడోత్సవాలకు ముఖ్య అతిథులుగా జనగామ ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, ఎస్ఐ రఘుపతి హాజరు కాగా, కార్యక్రమంలో లింగాలఘనపురం సర్పంచ్ సాదం విజయ మనోహర్, ఎంపీటీసీ బిక్షపతి, నెల్లుట్ల గ్రామపంచాయతీ కార్యదర్శి ఎనివాస్‌రెడ్డి, లింగాలఘణపురం గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్ల అశోక్, మండల సంయుక్త కార్యదర్శి నల్లకుమార్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రఘునాథపల్లి, ఆగస్టు14, ప్రభాతవార్త: మండలకేంద్రంలోని ప్రతిభా పాఠశాలలో 2001-02 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఆదివారం మండలకేంద్రంలోని ఏఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ఈ ఆత్మీయ సమ్మేళనంలో విద్యార్థులు వారు చదువుకున్నప్పటి ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.

అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులు చిట్టిబాబు, రాజేందర్, సుధాకర్, మల్లయ్య, కొలుపుల రవి, సుభాన్, స్వరూపలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థులు రాజేష్, అవినాష్, సృజన్‌కుమార్, రజని, శ్రావణి, ప్రసన్నలక్ష్మి, మంజుల, శ్రీధర్, అరుణలతోపాటు 30మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలకు నెలవు వనభోజనాలు



జఫర్‌గడ్, ఆగస్టు14, ప్రభాతవార్త: తెలుగువారి సంస్కృతిలో వనభోజనాల కార్యక్రమానికి ఎంతో విశిష్టత ఉందని, ఇలాంటి కార్యక్రమాన్ని శ్రీ వాసవి లక్ష్మీనర్సింహ ఆర్యవైశ్య పరపతి సంఘం నిర్వహించడం ముదావాహమని ఆర్యవైశ్య సంఘం సీనియర్ రాష్ట్ర నాయకులు చిట్టిమళ్ల కృష్ణమూర్తి పేర్కొన్నారు. శ్రీ వాసవి లక్ష్మీనర్సింహ ఆర్యవైశ్యపరపతి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సూరారం గ్రామంలో వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పెద్దఎత్తున తరలివచ్చిన ఆర్యవైశ్యులు మొదట కులదైవమైన వాసవి అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం సంఘం అధ్యక్షులు రేవూరి రమేష్ ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చిట్టిమళ్ల కృష్ణమూర్తి హాజరు కాగా, సంఘం నాయకులు రేవూరి పూర్ణచందర్, రేవూరి శ్రీనివాస్, దాంశెట్టి రామయ్య, అంచూరి యుగేందర్, బజ్జూరి మెడికల్‌కృష్ణమూర్తి, కొనిశెట్టి వెంకటేశ్వర్లు, బెలిదె వెంకన్న, ఇమ్మడి అనిల్, దొడ్డరమేష్, బోనగిరి శ్రావణ్‌కుమార్, ఇమ్మడి అశోక్, అంచూరి కమల పాల్గొన్నారు.

## సర్పంచ్ పోకల ఆధ్వర్యంలో కబడ్డీ, ఖోఖో క్రీడలు



రఘునాథపల్లి, ఆగస్టు14, ప్రభాతవార్త: రఘునాథపల్లి మండలకేంద్రంలో వజ్రోత్సవాల సందర్భంగా రఘునాథపల్లి గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక సర్పంచ్, జిల్లాసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోకల శివకుమార్ ఆధ్వర్యంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలను నిర్వహించారు.

ఈ క్రీడోత్సవాలకు ముఖ్య అతిథులుగా ఎంపీడీవో హాషీం, తహసీల్దార్ అన్వర్ హాజరై వారిచేతుల మీదుగా గెలిచిన క్రీడాకారులకు మొదటి బహుమతి సాధించిన వారికి వేయి రూపాయలతోపాటు షీల్డ్ అందించగా, ద్వితీయ బహుమతి పొందిన క్రీడాకారులకు 516రూపాయలు అందించి షీల్డ్‌ను బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రజాసంగ్రామ యాత్రను విజయవంతం చేయండి



పాలకుర్తి, ఆగస్టు14, ప్రభాతవార్త: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌చేపట్టే మూడోవిడత ప్రజాసంగ్రామ యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి విఠల్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలకేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్‌హాల్‌లో జరిగిన బీజేపీ కార్యకర్తల సమావేశం బీజేపీ జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా వారు హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలోరాజకీయ పునరేకీకరణ జరగనున్నట్లు వారు తెలిపారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజావిశ్వాసాన్ని కోల్పోయిందని అన్నిరంగాల్లో పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని వారన్నారు. టీఆర్ఎస్‌ను ఓడించగల సత్తా బీజేపీ పార్టీకే ఉందన్నారు. ప్రజాసంగ్రామ యాత్రకు ప్రజలు అధికసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేస్తున్నారని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయ లబ్ధికోసం బీజేపీ మోడీపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అంతరించి పోయిందన్నారు. ప్రజాసంగ్రామ యాత్ర ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 7అసెంబ్లీ నియోజకవర్గాలు రెండు జిల్లాల్లో పాదయాత్ర ఉంటుందని, ఈ పాదయాత్రకు భారీసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీజేపీ నాకులు చాడ సురేష్‌రెడ్డి, కె.శ్రీశైలం, గంగారెడ్డి, మహేష్, నెమురుగొమ్ముల వెంగళరావు, దొంగరి మహేందర్, కర్ర శ్రీనివాస్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, బీరప్ప, కమ్మగాని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మతల్లికి జోడుబోనాలు సమర్పణ



జనగామ కల్చరల్, ఆగస్టు14, ప్రభాతవార్త: శ్రావణమాసంలో ప్రతీ సంవత్సరం అందరు బాగుండాలి అని మైసమ్మతల్లిని కొలుస్తూ ఆదివారం చీటకోడూరు రిజర్వాయర్ వద్దగల మైసమ్మగుడివద్ద జనగామ జిల్లా ట్రాన్స్‌జెండర్ ఘనంగా జోడు బోనాలు, ఒడిబియ్యం అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ట్రాన్స్‌జెండర్స్ అధ్యక్షురాలు ఓరుగంటి ఉష, నిత్య, ఆకాంక్ష తదితరులు పాల్గొన్నారు.

# దేశ నిర్మాణంలో ముఖ్య భూమిక పోషించిన కాంగ్రెస్

## ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**కాటారం, ఆగస్టు 14, ప్రభాతవార్త**

ఏఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ, రాహూల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రంలో కాంగ్రెస్ పాదయాత్ర చేపట్టుతుందని ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. కాటారం సబ్‌డివిజన్ పరిధిలోని కాటారం, మల్హర్‌రావు, మహాముత్తారం, మహదేవపూర్ మరియు పలిమెల మండలాల్లోని కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాటారం మండలంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రోడ్ షోలో శ్రీధర్‌బాబు మాట్లాడుతూ..దేశ నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ కీలక భూమిక పోషించిందని, సేవలను స్మరిస్తూ ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా పాదయాత్రను చేపట్టినట్లు తెలిపారు. 75వ స్వతంత్ర భారత వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ దేశ నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ త్యాగాన్ని పదిమందికి తెలియజేయడమే లక్ష్యంగా పాదయాత్ర నిర్వహించడం జరిగిందన్నారు. దేశ నిర్మాణంలో భాగస్వాములైన సాతంత్ర్య సమరయోధులను స్మరిస్తూ కాంగ్రెస్ పార్టీ చేపట్టినటువంటి పాదయాత్ర నేటితో ముగియనుందని పేర్కొన్నారు. ప్రాణ త్యాగాలను చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. మహాత్మాగాంధీ ఇచ్చిన ఆలోచనతో అహింసా వాదంతో స్వాతంత్ర్యాన్ని సంపాదించిన కాంగ్రెస్ పార్టీకి గొప్ప చరిత్ర ఉందని గుర్తు చేశారు. అనంతరం భూపాలపల్లి జిల్లాకేంద్రం వరకు పాదయాత్ర నిర్వహించి ముగింపు పలికారు. ఈకార్యక్రమంలో కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు, డిసిసి నాయకులు, ఎంపిపిలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.








# మంథనికి తరలిన టిఆర్ఎస్ యువత



**కాటారం, ఆగస్టు 14, ప్రభాతవార్త**

మంథనిలో జరిగే స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించే ర్యాలీకి కాటారం మండలం నుండి టిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు జక్కు రాకేష్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ యువత ఆదివారం తరలివెళ్లారు. స్వాతంత్ర స్ఫూర్తిని నింపేందుకు గాను మంథని నియోజకవర్గ కేంద్రంలో టిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించి దేశభక్తిని చాటుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, నాయకులు నరివెద్ది శ్రీనివాస్, చీమల వంశీ, కుడుదుల రాజబాపు, బాసాని రవి తదితరులు తరలి వెళ్లారు.

# నూతన భవనంలోకి హైస్కూల్

## పంద్రాగష్టు వేడుకలకు సిద్ధం

## హైస్కూల్‌కు సిసి రోడ్డు మంజూరు చేయాలి




**మల్హర్‌రావు, ఆగస్టు 14, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్లలోని హైస్కూల్‌ను మండల పరిషత్ కార్యాలయం సమీపంలో నూతనంగా నిర్మించిన భవనంలోకి గత రెండు రోజులుగా ఫర్నీచర్ బెంచీలు తదితర వాటిని తరలించిన అధ్యాపక బృందం ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండా ఆదివారం నూతన భవనంలోకి హైస్కూల్ గదులను ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి పేరేంట్స్ కమిటీ ఛైర్మన్ గుమ్మడి రవితో కలిసి ప్రారంభోత్సవం చేశారు. వేసవి సెలవుల అనంతరం జూన్ మొదటి వారంలోనే హైస్కూల్ పక్కా నూతన భవనంలోకి షిఫ్ట్ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. కానీ నూతన



భవనంలో ప్రహరీ, పేయింటింగ్, లైటింగ్ తదితర పనులు పూర్తి కాకపోవడంతో ఆగష్టు 15కు హైస్కూల్ తరలించి అక్కడే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వాహించాలనే ఆదేశాల మేరకు ఆదివారం హైస్కూల్‌ను తరలించి ప్రారంభించారు.

### నూతన హైస్కూల్‌లో వసతులు కరువు..

నూతన భవనంలోకి హైస్కూల్‌ను తరలించాలని జారీ చేసిన అధికారులు విద్యార్థులకు వసతులు కల్పించడంలో పూర్తిగా నిర్లక్ష్యం చూపారని పలువురు విద్యార్థులు వాపోతున్నారు. పాఠశాల ఆవరణం చినుకు పడితే బురదమయంగా మారిందని,అ రకొరగా ఒకటి రెండు టాయిలెట్ల నిర్మాణమే చేశారని, బాయ్స్‌కు టాయిలెట్స్ ఇంకా పూర్తి కాలేదని పలువురు విద్యార్థులు తెలిపారు. నూతన పాఠశాలకు వెళ్లే రహదారి సైతం పూర్తిగా బురదమయంగా ఉందని జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ఎంపిడిఓ కార్యాలయం నుంచి పాఠశాల వరకు సిసి రోడ్డు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని అలాగే విద్యార్థులకు పూర్తి వసతుల కల్పనకు కృషి చేయాలని విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు.

# మల్లేష్ కుటుంబానికి ఫోటోగ్రాఫర్‌ల చేయూత

## రూ.50వేల చెక్కును అందించిన నాయకులు



**కాటారం, ఆగస్టు 14, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రమైన గారెపల్లికి చెందిన శ్రీనివాస ఫోటో స్టూడియో యజమాని, సీనీయర్ ఫోటో గ్రాఫర్ తూర్పాటి మల్లేష్ ఆదివారం ఉదయం ఆకస్మాత్తుగా మరణించారు. మరణ వార్త తెలిసిన వెంటనే ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు జి.లింగమూర్తి, ప్రధాన కార్యదర్శి దయాకర్, ఉపాధ్యక్షులు రమేష్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎండి.రఫీ కాటారం చేరుకొని మల్లేష్ భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో శాశ్వత సభ్యత్వం ఉన్నందు వల్ల వారి కుటుంబానికి పరిహారంగా రూ.50వేల చెక్కును అందజేశారు. ఈపరామర్శలో వారి వెంట మహాముత్తారం మండల అధ్యక్షులు పాషా, ఉమ్మడి వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి తొంబర్ల రాజేంద్ర ప్రసాద్, శ్రీనివాస్, కాటారం మండల అధ్యక్షుడు కనుకుల శివ, నా నరేందర్, మేకల రమేష్, ఈర్నాల శ్రీను, శ్రీకాంత్, మాధవ్ తదితరులు ఉన్నారు.

# మాదాసు వెంకటేష్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరికలు

**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు14, ప్రభాతవార్త:**

డివిజన్‌కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో 3వ విడత ప్రజాసంగ్రామ యాత్ర నియోజకవర్గంలో ప్రవేశిస్తున్న నేపథ్యంలో స్వాగత ఏర్పాట్లకు యాత్ర విజయవంతం చేసేందుకు నిర్వహించిన సన్నాహకసమావేశంలో యాత్ర నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదిరెడ్డి జలేందర్‌రెడ్డి,టక్కుల గంగాధర్‌గౌడ్‌లతో కలిసి బీజేపీ రాష్ట్ర నాయకులు, యాత్ర జనగామ జిల్లాసహ ప్రముఖ్ మాదాసు వెంకటేష్ ఆదివారం చర్చించారు. అనంతరం బీజేపీ పార్టీలో చేరిన జఫర్‌గడ్ మండలానికి చెందిన యువకులు ప్రభు, రాకేష్, అఖిల్, దిలీప్‌లకు పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు గట్టుకృష్ణగౌడ్, జఫర్‌గడ్ మండల పార్టీ అధ్యక్షులు తౌటి సురేష్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్, బీజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కొలనుపాక శరత్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిది పుంద్రు నవీన్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ మండల అధ్యక్షుడు నునావత్ రాజునాయక్, ప్రధాన కార్యదర్శి అరవింద్, అధికార ప్రతినిధి గాదె శ్రీకాంత్, బాల్నె శ్రీనివాస్, కందుకూరి రజనీకర్, రడపాక శ్రీనివాస్, రడపాక రాజ్‌కుమార్, ఈరెల్లిసంపత్, తిరుపతి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా వజ్రోత్సవ వేడుకలు



**నర్సంపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం స్వాతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మున్సిపల్ ఛైర్మన్ గుంటి రజిని కిషన్ ఆధ్వర్యంలో కంప్యూనిటి హాల్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన కళాకారులకు అదనపు కలెక్టర్ హరిసింగ్ బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, కౌన్సిల్ సభ్యులు తిరుమల, జుర్రురాజు, కవిత, రాంబాబు, శ్రీదేవి, మినుముల రాజు, గండి రజిత, రాయిడి కీర్తి, నాగిశెట్టి పద్మ, గడ్డమీది సునిత, మహబూబ్‌పాషా, మల్లీశ్వరి, విజయ్‌కుమార్, అంజలి, వేల్పుగొండ పద్మ, బోడ గోల్య, బత్తిని రాజేందర్, పెండెం లక్ష్మి, ములుకల వినోద, వేముల సాంబయ్య, బాణాలిందిరా, దార్ల రమాదేవి, నాయిని సునిత, కొంకీస జ్ఞానసాగర్, యాకుబ్‌బియా, పరికి జ్యోతి, ఏస్.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ బోర్ ప్రారంభించిన సర్పంచ్ మల్లారెడ్డి

**బచ్చన్నపేట, ఆగస్టు14, ప్రభాతవార్త:**

బచ్చన్నపేట మండలంలో ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కాలనీలో వాటర్ బోరును గ్రామ సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టీఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, జిల్లానాయకుడు అంజయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# మైనార్టీ విద్యార్థులతో కలసి నిద్రించిన ఎంఎల్ఎ గండ్ర

**భూపాలపల్లి, ఆగస్టు14, ప్రభాతవార్త**
భూపాలపల్లి పట్టణంలోని మైనార్టీ స్కూల్ విద్యార్థులతో కలసి శనివారం రాత్రి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి నిద్ర చేశారు. పట్టణంలోని మైనార్టీ స్కూల్‌లో విద్యార్థులకు వసతులు అందుతున్నాయా, రాత్రి వేళల్లో మోను ప్రకారం బోజనం తదితర సదూపాయాలు అందుతున్నాయా అనే ఉద్దేశ్యంతో ఎంఎల్ఎ రాత్రి విద్యార్థులతో కలసి బోజనం చేసి నిద్ర పోయారు. ఆదివారం ఉదయం రన్నింగ్, యోగ, అల్పహారం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి బుర్ర సునిత, ప్రిన్సిపాల్ రజిత, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, పట్టణ అద్యక్షుడు కటకం జనార్ధన్, జిల్లా నాయకులు బుర్ర రమేష్, క్యాతరాజు సాంబమూర్తి పాల్గోన్నారు.





# బీజేపీ పాలనలో ప్రమాదంలో మన దేశం




**భూపాలపల్లి, ఆగస్టు14, ప్రభాతవార్త**
భారతదేశం బీజేపీ పాలనలో అత్యంత ప్రమాదంలో పడిందని సీపీఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. భారత రాజ్యాంగ విలువులు-కమ్యూనిస్టుల పాత్ర జిల్లా సదస్సు కంపేటి రాజయ్య అద్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా బందు సాయిలు మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం మన దేశ పాలనకు దిక్సూచిగా రూపోందించబడిన భారత రాజ్యాంగం నేడు ప్రమాదంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు డాక్టర్ అంబేద్కర్ అధ్యక్షతన ఏర్పడిన రాజ్యాంగ పరిషత్ అనేక రాజ్యాంగాలను అద్యయనం చేసి అనేక చర్చల అనంతరం రాజ్యాంగాన్ని రూపోందించటం జరిగిందని అన్నారు. ప్రస్తుత బీజేపీ పాలనలో మన రాజ్యాంగానికి తీవ్ర ప్రమాదం ఏర్పడిందని, బీజేపీ అధికారంలోకి వచ్చి 8 ఏండ్ల కాలంలో రాజ్యాంగంపై దాడి చేస్తుందని అన్నారు. రాజ్యాంగంకు విరుద్దంగా పార్లమెంట్‌లో నిర్ణయాలు జరుగుతున్నాయని అన్నారు. ఇందుకు వ్యతిరేకంగా పోరాడాలని సూచించారు. ఈసదసు స్ లో నాయకులు సిహెచ్ రమేష్, పిరాజేందర్, శ్రీకాంత్, దేవేందర్, రజాక్, వెలిశెట్టి రాజయ్య పాల్గోన్నారు.

# సీఎంపిఎఫ్ ఆఫీస్ తరలించే కుట్రను అడ్డుకుంటాం

**భూపాలపల్లి, ఆగస్టు14, ప్రభాతవార్త**
సింగరేణి కార్మికులకు సంబంధించిన సీఎంపీఎఫ్ కార్యాలయంను హైదరాబాద్‌కు తరలించే కుట్రను అడ్డుకుంటామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కేంద్ర కమిటీ డిప్యూటి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని కోమురయ్య భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎంపీఎఫ్ కార్యాలయాలు కొత్తగూడెం, గోదావరిఖనిలో కొనసాగటం జరుగుతుందన్నారు. కాగా గోదావరిఖనిలో కొనసాగుతున్న కార్యాలయంను హైదరాబాద్‌కు తరలించుటకు ప్రయత్నాలు జరుగుతున్నందున తక్షణమే అట్టి ప్రయత్నంను విరమించుకోవలన్నారు. గతంలో ఐఎన్‌టియుసి హయాంలో కూడా హైదరాబాద్‌కు తరలించటం వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఏఐటియుసి ఆద్వర్యంలో అనేక పోరాట, ఆందోళన కార్యక్రమాలను చేపట్టి గోదావరిఖనికి



తరలించగా నేడు తిరిగి మార్చుటకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. సీఎంపిఎఫ్ కార్యాలయంను హైదరాబాద్‌కు తరలించే కార్యక్రమంను విరమించుకోని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని రాజ్‌కుమార్ హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు మాతంగి రాంచందర్, ఎం రవికుమార్, మాటేటీ శ్రీనివాస్, దేవా, హైమద్, అస్లాం, మహేష్, బాలాజీ, ఎం శ్రీనివాస్, రాములు పాల్గోన్నారు.

# జాతీయ జండాల పంపిణీ



**భూపాలపల్లి, ఆగస్టు14, ప్రభాతవార్త**
తెలంగాణ జాగృతి జిల్లా అద్యక్షుడు మాడ హరీష్‌రెడ్డి ఆద్వర్యంలో ఆదివారం పట్టణంలోని పలు కాలనీలలో జాతీయ జండాను పంపిణీ చేశారు. స్వాతంత్ర్య వజ్రోత్సవాలను విజయవంతం చేయటంలో భాగంగా పలు కాలనీలలో జాతీయ జండాలను అందజేసి ప్రతి ఇంటిపై ఎగురవేయాలని కోరారు.

# త్యాగాల చరిత్ర కాంగ్రేస్ పార్టీది.. బోగాల చరిత్ర బీజేపీది

## పాదయాత్ర ముగింపు సభలో ఏఐసీసీ కార్యదర్శి శ్రీధర్‌బాబు



**భూపాలపల్లి, ఆగస్టు14, ప్రభాతవార్త**
ఏన్నో ఏళ్ల నుండి త్యాగాలు చేసిన ఘనత కాం గ్రేస్ పార్టీకి ఎంతో చరిత్ర ఉందని, నేడు అధికారంలో కొనసాగుతున్న బీజేపీకి భోగాల చరిత్ర ఉందని ఏఐసీసీ కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రేస్ పార్టీ అద్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి ఆద్వర్యంలో 75వ స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా పాదయాత్ర నిర్వహించగా ఆదివారం పట్టణంలో ముగిసింది. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో శ్రీధర్‌బాబు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోదుల కోసం ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు ఆజాదిఇకా గౌరవ యాత్రలో పాల్గోని నివాళులు అర్పించిన ప్రజలకు కాంగ్రేస్ పార్టీ తరపున ధ్యనవాదాలు తెలిపారు. స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహనీయుల ఆలోచనలకు ఇప్పుడున్న టిఆర్ఎస్, బీజేపి ప్రభుత్వాలు ఆచరణలోకి తీసుకురావటం లేదని అన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఉండి భారతదేశం ప్రగతి గతంలో ప్రపంచ దేశాలలో అగ్రగామిగా ఉండాలని స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆలోచన చేయటం జరిగిందని అన్నారు. నేటి పాలక వర్గాలు అందుకు విరుద్దంగా పాలన సాగిస్తున్నారని అన్నారు. ప్రశ్నిస్తే జైలుకు పంపటం పరిపాటిగా మారిందని ఆరోపించారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను గుత్తేదారులకు అప్పగించుటకు బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు. దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించాల్సి ఉండగా ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు అప్పనంగా కట్టబెడుతుంని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర నాయకులు మహేష్‌గౌడ్, భూపాలపల్లి నియోజక వర్గ ఇంచార్జీ గండ్ర సత్యానారాయణరావు, పలు మండలాలకు చెందిన కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు అదిక సంఖ్యలో పాల్గోన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణి

**ఖానాపురం, ఆగస్టు 14, ప్రభాతవార్త**
మండలంలో 21మంది వివిధ అనారోగ్య సమస్యలతో బాదపడుతున్న బాదితులకు రూ. 7,72,000 సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బత్తిని స్వప్న, శ్రీనివాస్, మండల పార్టీ అద్యక్షులు మహాలక్ష ఇమ వెంకటనర్సయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పోపా ఎన్నికల ప్రక్రియ పూర్తిచేయాలి



**జనగామ, ఆగస్టు14, ప్రభాతవార్త:**
జనగామ పట్టణ పోపా ముఖ్య సలహాదారుల సంఘం చైర్మన్ సుధీరంజన్, ఎనగందుల భిక్షపతి, కందుల సత్తయ్యలను కలిసినట్లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పోపా పాలకవర్గం రద్దు జరిగి మూడునెలలు కావస్తుందని, త్వరగా పోపా ఎన్నికల ప్రక్రియ పూర్తిచేయాలని, వచ్చేనెల సెప్టెంబరు నెలలో 1వ తేదీ నాడు బోనాల పండుగలోగా పూర్తి కమిటీని ఎన్నుకోవాలని తెలియచేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గుమ్మడవెల్లి సత్యనారాయణ, చెడిపెల్లి శ్రీహరి, ఎక్కలదేవి సింహాద్రి, పిట్టల సతీష్, బింగి యాదగిరి, నల్లచిన్న ఆంజనేయులు, మంచికట్ల రాజేష్, బిర్రు సత్యనారాయణ, చంద్రమౌళి, సోమనర్సయ్య పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల పండుగ

**బచ్చన్నపేట, ఆగస్టు14, ప్రభాతవార్త:**
మండలకేంద్రంతోపాటు మండలంలోని బండనాగారం గ్రామంలో ఆదివారం ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు. శ్రావణమాసం కావడంతో గ్రామంలో పలువురు గ్రామ దేవుళ్లకు గ్రామస్థులు బోనాలను చేసి భక్తిశ్రద్దలతో మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా ఆడపడుచుల రాకతో గ్రామాలన్నీ కళకళలాడుతున్నాయి. ఈసందర్భంగా గ్రామాలలోని గ్రామదేవతలకు డప్పుచప్పుళ్ల మధ్య పిల్లాపాపలతో కలిసి బోనాలు తీసుకెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలోఆయా గ్రామాల సర్పంచ్‌లు వడ్డెపల్లి మల్లారెడ్డి, శివరాత్రి కవిత, ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.



# పేదల సమస్యలు పరిష్కరించాలి

## - పాదయాత్రలో కాంగ్రెస్ డోర్నకల్ నియోజకవర్గ సభ్యులు రాంచంద్రు నాయక్

*కురవి, ఆగస్టు 14, ప్రభాతవార్త:*
కేంద్ర ప్రభుత్వం ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయటమే కాదు వారి సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ డోర్నకల్ నియోజకవర్గ సభ్యులు జాటోత్ రాంచంద్రు నాయక్ అన్నారు. ఆదివారం కురవి, నల్లేల, మోదుగుల గూడెం, కాంపల్లి, పెరుమాళ్ల సంకీస, డోర్నకల్ వరకు వజ్రోత్స వాలలో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ అంబాని, అదానీలను ప్రోత్సహిస్తున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో 60 వేల కోట్ల రూపాయలు అప్పులు చేస్తే కేసీఆర్ ప్రభుత్వం 8 సం॥లలో 60 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసిందని విమర్శించారు. ఇప్పటికైనా మేథావులు, యువకులు, ఉద్యోగులు రాష్ట్రంలో ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోనట్లైతే రానున్న రోజుల్లో శ్రీలంకలో ఏర్పడిన ఆర్థికమాంధ్యం దుస్థితి తెలంగాణకు ఏర్పడుతుందని, శ్రీలంకలో ఒకే కుటుంబానికి చెందినవారు పరిపాలించడం ద్వారా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రానున్న రోజుల్లో తెలంగాణలో కుటుంబ పాలన ప్రోత్సహించినట్లైతే మనకు కూడా అదే దుస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కురవి టౌన్ అధ్యక్షులు నారాయణ రాజేంద్రకుమార్, నాయకులు అంబటి వీరభద్రం గౌడ్, బండి శ్రీనివాస్, రజినీకాంత్, మోహన్ రావు, వీరభద్రం, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనుల అభివృద్ధికి పెద్దపీట

## - ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్

*మరిపెడ, ఆగస్టు 14, ప్రభాతవార్త:*
500 జనాభా కలిగిన తండాలను గ్రామ పంచాయితీలుగా ఏర్పాటుచేసి వాటి అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నారని ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని కోట్య తండా గ్రామ పంచాయితీ పరిధిలో రంగాపురం నుండి ఆళ్లగడ్డ తండా వరకు 70 లక్షల రూపాయల నిధులతో నూతనంగా ఏర్పాటుచేస్తున్న బిటి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు సంపూర్ణ అభివృద్ధి చెందుటకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. గిరిజనులు స్వయం పరిపాలన కొనసాగించేందుకు గ్రామ పంచాయితీలు ఏర్పాటుచేసి వారికి సర్పంచు పదవులు దక్కాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు, ఎంపీపి గుగులోతు అరుణా రాంబాబు, జెడ్పీటీసి తేజావత్ శారదా రవీందర్, నాయకులు మహేందర్ రెడ్డి, అచ్యుతరావు, వెంకన్న, మాణిక్యం, పాల్గొన్నారు.



# ప్రజల చూపు కాంగ్రెస్ వైపు

*మరిపెడ, ఆగస్టు 14, ప్రభాతవార్త:*
డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని మాలోత్ నెహ్రూనాయక్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకుల ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కందికొండ నుండి దంతాలపల్లి వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ పరిపాలనపై విసుగెత్తిన ప్రజలు కాంగ్రెస్ పరిపాలన కొరకు ఎదురుచూస్తున్నారన్నారు. డోర్నకల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అన్నారు. కంచుకోటను బద్దలు కొట్టడం ఏ పార్టీ తరం కాదన్నారు. రాష్ట్ర ప్రజలను నమ్మించి మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కేసీఆర్ ఎన్నికల హామీలలో ఏ ఒక్కటి పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. రానున్న రోజుల్లో నియోజక వర్గంలో కాంగ్రెస్ నాయకులు గద్దెనెక్కడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యుగంధర్ రెడ్డి, పద్మాకర్ రెడ్డి, శ్రీను, వెంకన్న, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

## - యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి

*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 14, ప్రభాతవార్త:*
దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప వీరుడు భగత్‌సింగ్ అని ఆయన స్ఫూర్తితో ఉద్యమించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్రోద్యమం భగత్‌సింగ్ పాత్ర అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భరతమాత దాస్య శృంఖలాల విముక్తి కోసం బ్రిటిష్ అధికారులతో పోరాడి అతి చిన్నవయస్సులోనే దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప వీరుడని, పంజాబ్ రాష్ట్రంలోని బంగా అనే గ్రామంలో 1907 డిసెంబర్ 28న జన్మించారన్నారు. ఆయన స్ఫూర్తిని ప్రతి ఒక్కరు స్వీకరించి హక్కుల సాధన కోసం ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి కేలోతు సాయి కుమార్, డివిజన్ కార్యదర్శి గుగులోతు సూర్య ప్రకాష్, ఉపేందర్, చంటి, శివ, వెంకటేష్, కళ్యాణ్, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.




# మహనీయుల విగ్రహాలను శుద్ధి చేసిన నాయకులు

*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 14, ప్రభాతవార్త:*
భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహనీయుల విగ్రహాలను బిజెపి పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుభ్రపరచి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి మహనీయుల విగ్రహాలకు పూలమాల వేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు రాంచందర్ రావు మాట్లాడుతూ ఆజాద్ కా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని, దేశ ప్రధాని మోడీ బిజెపి ప్రభుత్వం దేశాభివృద్ధియే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తుందని, అందుకు ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు యాప సీతయ్య, వైస్ ఎంపీపి యల్డి మల్లయ్య, పట్టణాధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, మండలాధ్యక్షులు పసుపులేటి నవీన్ నాయుడు, ముల్లంగి ప్రతాపరెడ్డి, లక్ష్మణ్ రావు, సిరికొండ సంపత్, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు దారా ఇందు భారతి, పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లె సందీప్, యశ్వంత్, ప్రేమ్ కుమార్, నరేష్ నాయక్, కోటి నాయక్, శివకుమార్, తదితరులు ఉన్నారు.






# మాజీ సర్పంచ్ ఘణ్ శ్యాందాస్‌కు కన్నీటి వీడ్కోలు

## - మృతదేహంపై నివాళులు అర్పించిన పురప్రముఖులు
## - కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి సత్యవతి
## - మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్

*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 14, ప్రభాతవార్త:*
ప్రజాసేవ కోసం మహబూబాబాద్ గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా ఎన్నికై తనకంటూ ప్రత్యేకతను నిర్మించుకున్న మాజీ సర్పంచ్ ఘణ్ శ్యాందాస్



లోయ ఆదివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. మరణవార్త తెలియగానే మహబూబాబాద్ జిల్లా కేంద్రంతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన పురప్రముఖులు, న్యాయవాదులు, వైద్యులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు ఆయన నివాసానికి వెళ్లి మృతదేహానికి నివాళులు అర్పించారు. అదేవిధంగా రాష్ట్ర గిరిజన మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్, కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, మాజీ జెడ్పీటీసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్; మహబూబాబాద్ మాజీ సర్పంచులు, మల్గిరెడ్డి సుధ అర్జున్ రెడ్డి, సాధుల శ్రీనివాస్, భూక్యా నెహ్రూనాయక్‌తో పాటు మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, ఫ్లోర్ లీడర్లు, అధికారులు పార్థీవ దేహంపై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మహబూబాబాద్ పట్టణానికి ఆయన చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేసుకున్నారు.

# ఇందిరమ్మ రాజ్యంతోనే పేదోళ్ల బతుకులు వెలుగు

## - కాంగ్రెస్ పాదయాత్రలో మాలోత్ నెహ్రూనాయక్

*దంతాలపల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్త:*
రాష్ట్రంలో, దేశంలో టీఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు గత ఎనిమిదన్నర సంవత్సరాల కాలంలో ప్రజలకు చేసింది ఏమీ లేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఇందిరమ్మ రాజ్యంతోనే పేదోళ్ల బతుకులు మారుతాయని డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ బాధ్యులు మాలోత్ నెహ్రూనాయక్ అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పాదయాత్రలో భాగంగా ఆదివారం మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతుందని, నియోజక వర్గ అభివృద్ధి జరిగిందంటే కాంగ్రెస్ పార్టీ హయాంలోనే జరిగిందని, ఇది ప్రజలకు తెలుసన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ ప్రాంత ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ మెరుగు సత్యనారాయణ, నాయకులు లాలునాయక్, చందారెడ్డి, జగదీశ్వర్, ఒంటికొమ్ముల యుగంధర్ రెడ్డి, భరత్ కుమార్, ఉపేందర్, సోమేశ్వర్, శంకర్, నాగేందర్, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# పాపన్న స్ఫూర్తితో మందుకు సాగాలి

## గోపా జిల్లా అద్యక్షులు కుర్ర శ్రీనివాస్‌గౌడ్

**నెల్లికుదురు, ఆగష్టు 14, ప్రభాతవార్త**

గౌడ చరిత్రలో ముఖ్యమైన స్థానం ఉన్న వ్యక్తి,బహుజనవీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్‌ను సూర్తిగా తీసుకుని గౌడులంతా ఏకమై ముందుకు సాగాల్సిన సమయం ఆసన్నమైందని గౌడ అఫీసియల్స్ /ప్రొఫెషనల్ (గోపా) జిల్లా అద్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడు సూచించారు.ఆదివారం గోపా మండల శాఖ ఆధ్వర్యంలో సరా ్దర్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళర్పించిన అనంతరం,372వ జయంతి ఉత్సవాలను నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర,జిల్లా నేతలు మాట్లాడుతూ... రాష్ట్రంలో గౌడులు అధికంగా ఉన్నారని,వచ్చే శాశనసథ ఎన్నికల్లో గౌడ్‌ల సత్తాచాటాలన్నారు.పాపన్నగౌడ్ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఆవిష్కరించాలని రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సర్వార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహా ఆవిష్కరణను త్వరలోనే చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార ్యక్రమంలో జిల్లా ప్రధాన



కార్యదర్శి బెల్లంకొండ శ్రీనివాస్‌గౌడ్,రాష్ట్ర నాయకులు చీకటి శ్రీనివాస్‌గౌడ్,గౌరవ సలహాదారులు సమ్మెట వెంకన్నగౌడ్,జిల్లా నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్,మండల అధ్యక్ష,కార్యదర్శులు గడ్డం యాలాద్రీ గౌడ్,పెరమాండ్ల యాదగిరి, విగ్రహాదాత నందారపు రామచంద్రయ్య గౌడ్,పెరుమాండ్ల తిలక్‌బాబు గౌడ్, బొమ్మెర ఎల్లగౌడ్ గౌడ్,క్రిష్ణయ్య గౌడ్,బందారపు సుధాకర్ గౌడ్,రాగిపెల్లి వెంకటేశ్వర్లు గౌడ్,సూదగాని ఉపేందర్ గౌడ్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

# బిజేపి అధికారంలోకి రావడం ఖాయం



**పెద్దవంగర,ఆగష్టు 14, ప్రభాతవార్త**

రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపి రాష్ట్ర నాయకులు, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జీ పెదగాని సోమయ్య, జనగాం జిల్లా ప్రధానకార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు.అదివారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు బోమ్మరబోయిన సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ముఖ్యఅతిథులుగా పాల్గోని మాట్లాడారు.తెలంగాణలో కుటుంబ పాలనకు కాలం చెల్లిందన్నారు.రాష్ట్ర ప్రజలు బీజేపీ పక్షాన నిలువబోతున్నారని,ఎవరెన్ని జిమ్మిక్కులు చేసిన రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాకుండా ఎవరూ అడ్డుకోలేరని అన్నారు.రాష్ట్రంలో బీజేపీ ఎనబై సీట్లు గెలుస్తుందని అందులో పాలకుర్తి నియోజకవర్గం ఉండబోతుందని పేర్కొన్నారు.రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మూడవ ప్రజా సంగ్రామ యాత్ర పాలకుర్తి నియోజకవర్గం మిదుగా వస్తుందున పాలకుర్తి నియోజక వర్గంలో ఉన్నా ప్రజలు,కార్యకర్తలు,పార్టీలాతితంగా వచ్చి ఘనస్వాగతం పలికి యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యాక్షుడు రంగు రాములు గౌడ్,మండల నాయకులు తలారి సోమయ్య,సాయిని రవి,ఉడుత శ్యామ్ తదితరులు పాల్గోన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రభలకుండా తగు జాగ్రత్తలు పాటించండి



**పోచమ్మమైదానం, ఆగష్టు 14, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 12,13 డివిజన్లలో ఆదివారం 10.10 నిమిషాల కార్యక్రమంలో భాగంగా స్థానిక కార్పోరటర్‌లు కావటి కవిత రాజుయాదవ్, సురేష్ కుమార్ జోషి ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ నగర్, దేశాయిపేట, ఎస్సీ కాలనీలలో స్థానిక కార్పోరేటర్‌లు స్వయంగా పర్యటిస్తూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా పాత కూలర్లు, పాడైన తోట్టిలలో, రబ్బర్ టైర్లలో, పగిలిన డ్రంబులలో నీరు నిల్వ లేకుండా, ముఖ్యంగా ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికి నీరు నిలువకుండా చూసుకోవాలని స్థానిక ప్రజలకు అవగాహణ కల్పించారు. ముఖ్యంగా దోమల ద్వారా మలేరియా, డేంగ్యూ సోకకుండా ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కార్పోరేటర్లు ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఎం. ప్రతిభ డివిజన్‌అధ్యక్షులు సోలరాజు ,ఆర్ సాంబయ్య, పి.శివప్రసాద్, మలేరియా సిబ్బంది, ఆర్‌పిలు, పారిశుధ్య సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# హర్ ఘర్‌కా తిరంగా పాటించాలి

## బీజేపి సీనియర్ నాయకులు రాజేష్ ఉపాధ్యాయ్

**వరంగల్, ఆగష్టు 14, ప్రభాతవార్త**

భారతదేశ ప్రధాని ప్రియతమ నాయకుడు నరేంద్రమోడీ ఆదేశాల మేరకు ఆజాదీకా అమృత్ మహోత్సవాలు ప్రతి భారతీయుడు సగర్వంగా నిర్వహించాల్సిన ఆవశ్యకత ఉందని బీజేపి సీనియర్ నాయకలు రాజేష్ ఉపాధ్యాయ్ అన్నారు. ఆదివారం అండర్ రైల్వే బ్రిడ్జి ప్రాంతంలో ఆటో, జీపుల అడ్డాలోని డ్రైవర్లకు స్ట్రీట్ వ్యాపారస్తులకు తోపుడు బండ్ల వారికి ఆయన ఆధ్వర్యంలో జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క భారతీయుడు దేశ భక్తితో నడుచుకోవాలని దేశ ఐక్యతను చాటే ఇలాంటి వజ్రోత్సవాల అవకాశం అరుదు రాదని అన్నారు. ప్రతి ఒక్కరు చిన్నా పెద్ద, బేషాజాలలు లేకుండా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి అవకాశం దేశ ప్రధాని నరేంద్ర మోడీ కల్పించారని అన్నారు. 15 ఆగస్టు, రిపబ్లిక్ రోజుల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రజా ప్రతినిధులు తప్పా అందరికీ అవకాశం రాదని అలాంటిది కార్మికుడు సైతం తను నడిపే ఆటోపై జాతీయ జెండా ఎగురువేసుకోవడం గర్వంగా సంతోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదాసు రాజు, హర్‌ఘర్ తిరంగా తూర్పు అసెంబ్లీ ఇంచార్జ్ పుప్పాల రాజేందర్, బన్నీ, జిల్లా బాబు, ఎండీ సర్వార్, సూరన్న, జనార్ధన్, ఆటో, జీపు డ్రైవర్లు, తోపుడుబండ్ల వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.



# వీఆర్‌ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**చెన్నారావుపేట, ఆగష్టు 14, ప్రభాతవార్త**

వీఆర్‌ఏలసమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల వీఆర్ఏ జెఏసి చైర్మన్ శ్రీలం రాజు అన్నారు. ఆదివారం 21వ రోజున రాష్ట్ర వ్యాప్తంగా ఆటలు ఆడి నిరసన కార్యక్రమంలో భాగంగా చెన్నారావుపేట మండలంలో దీక్షా శిబిరంలో కార్యమ్ బోర్డు, చేస్, అష్టచెమ్మ, మా తాత ఉత్తరం ఎక్కన్నో పోయింది అనే అతను మాముఖ్యమంత్రి వీఆర్‌ఏలకు ఇచ్చిన పేస్కేల్ హామీ ఎంత వరకు వచ్చింది. అని నిరసన తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల జెఏసి చైర్మన్ శీలంరాజు, జనరల్ సెక్రటరి బోల్లెపెల్లి రాజశేఖర్, కో చైర్మన్ చాగంటి శివకోటి, కోరె శోభారాణి, కన్వీనర్, జన్ను స్రవంతి, కో కన్వీనర్లు నిమ్మనబోయిన రమేష్,పడిదం సునీల్, శ్రీనివాస్,నరేష్, మండల నర్సింహస్వామి, సదయ్య, శ్రీలత, రాజ్యలక్ష్మి, మహబూబి, సలీం, మొగిళి,తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వాసి బెలిగిని మఠం శివకుమార్‌కు స్వర్ణకంకణ ధారణ



**జనగామ, ఆగస్టు14, ప్రభాతవార్త:**

75వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా హరిహర కళాభవన్ లలిత కళాసేవా సమితి వారు అందించిన స్వర్ణకంకణ ధారణ, వాస్తుసేవా విద్వాన్ అనుబిరుదుతో అత్యంత వైభవంగా బెలిగిని మఠం శివకుమార్‌ను ఘనంగా సత్కరించారు.

ఆదివారం హరిహర కళాభవన్ హైదరాబాద్‌లో సముద్రాల వేణుగోపాల చారి తెలంగాణ అధికార ప్రతినిదులు న్యూఢిల్లీ వారి చేతుల మీదుగా స్వర్ణకంకణ ధారణ, వాస్తుసేవా విద్వాన్ అను బిరుదును అందించారు. జనగామ జిల్లా వాసి వాస్తు, జ్యోతిష్యం, దేవాలయాలకు ముగ్గులుపోయుట, దేవతా ప్రతిష్ఠ కార్యక్రమాలు జరిపించడంలో అగ్రగణ్యులు. వీరు మన జగనామ సామూహిక కలెక్టర్ సముదాయ భవనం శంకుస్థాపన, ప్రారంభ కార్యక్రమం జరిపించారు. వీరికి ఇటీవల కర్ణాటక ప్రభుత్వం సంస్కృత విశ్వ విద్యాలయం బెంగుళూరు వారు నిర్వహించిన ప్రతిష్ట నిధి కార్యక్రమంలో మార్గం నిర్దేశం చేసినందుకు గాను శాస్త్ర సారథి అను బిరుదుతో సత్కరించింది. ఈసందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ తన జ్యోతిష్య వాస్తు సేవను గుర్తించి తనను ఘనంగా సత్కరించిన లలిత కళాభవన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా బోనాల పండగ



**పెద్దవంగర,ఆగష్టు 14, ప్రభాతవార్త**

వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా ఉండాలని,ప్రజలు ఆయురార్యోగాలతో ఉండాలని మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో ఆదివారం బోనాల పండగను ఘనంగా నిర్వహించారు.గ్రామ దేవతల ఆలయల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. డప్పువాయిద్యాల మధ్య బోనాలను ఊరేగిస్తూ ముత్యాలమ్మ తల్లి ఆలయానికి చేరుకుని బోనాలు, నైవెద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మండల కేంద్రంలో మండల అభివద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, ఎంపిటిసి ఎదునూరి శ్రీనివాస్,గ్రామ పార్టీ అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి, వార్డు సభ్యులు, గ్రామస్థులు బోగోజు భద్రయ్యచారి, ఉపేంద్రచారి, రత్నవిలాచారి, నరేందర్, సోంబ్రహ్మాచారి,మహిళలు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

# విద్యుత్‌షాక్‌తో మహిళ మృతి

**ఐనవోలు,ఆగస్టు14,ప్రభాతవార్త**



ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో ఓ మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని కొండపర్తి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది.ఎస్సై గుగులోతు వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం కొండపర్తి గ్రామానికి చెందిన వరంగంటి రజిత(41)ఆదివారం ఉదయం బట్టలు ఇనుప తీగపై అరవేస్తున్న క్రమంలో విద్యుత్‌షాక్ తగలి ఆమె గట్టిగా అరిచింది.ఇది గమనించిన రజిత భర్త కమలాకర్ ఆమెను కాపాడే ప్రయత్నం చేయగా కరెంట్ షాక్ తగడంతో అక్కడే ఉన్న కమలాకర్ తమ్ముడు కర్రతో తీగను కొట్టాడు.దీంతో ఇద్దరు కింద పడిపోగా రజిత స్పృహ కోల్పోయింది.వెంటనే హుటాహుటిన వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందింది.మృతురాలి భర్త కమలాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# అన్నీ తానై..ఓ తహసిల్దార్...



**గూడూరు, ఆగస్టు 14, ప్రభాతవార్త**

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా ఈనెల 15న స్వాతం త్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు స్థానిక అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆదివారం అధికారులు, సిబ్బంది బిజీబిజీ అయిపోయారు. ఇందులో భాగంగా ఒక ప్రభుత్వ కార్యాలయంలో ప్రత్యేకత చోటు చేసుకుంది. సిబ్బంది ఉన్నప్పటికీ అన్నీ తానై అన్నట్టుగా ఆ కార్యాలయ అధికారి కార్యాలయంలో పనులు చక్కబెడుతూ హడావిడి చేసాడు. పార పట్టి గడ్డిని చెక్కాడు. బూజు కర్ర పట్టి గోడలు దులిపాడు. ఫర్నీచర్ శుభ్రం చేసాడు. ఇంతకీ ఆ అధికారి ఎవరంటే గూడూరు తహసిల్దార్ అశోక్‌కుమార్. వజ్రోత్సవ ద్విసప్తాహ వేడుకలు మండలంలో ప్రారంభమైన నాటి నుండి అన్ని కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్న తహసిల్దార్ ఆదివారం తన కార్యాలయంలో కూడా రాజు, మం త్రి, బంటు నేనే అన్నట్టుగా వ్యవహరించాడు. కార్యాలయంలో సోమవారం జెండా వందనం కార్యక్రమ నిర్వహణ ధృష్ట్యా ప్రాంగణంలో శుభ్రం చేసే పనులు మొదలు, కార్యాలయ భవనం గోడలు దులిపే పనుల వరకు అన్నిట్లో పాలు పంచుకొని సిబ్బందిని ఉత్సాహపరిచాడు. ఆయన ఇక్కడ తహసిల్దార్‌గా భాధ్యతలు చేపట్టిన తర్వాత కార్యాలయ రూపురేఖలు కూడా మార్చి పలువురి ధృష్టిని ఆకర్షించారు. ఇదే క్రమంలో ఆదివారం కార్యాలయ ప్రాంగణంలో ఆయన వ్యవహరించిన తీరు మొత్తానికి ఒక ప్రత్యేకతగా నిలిచింది.

# ఉత్సాహంగా తీజ్ సంబురాలు

**గూడూరు, ఆగస్టు 14, ప్రభాతవార్త**

లంబాడ గిరిజనులు ప్రీతి పాత్రంగా నిర్వహించుకునే తీజ్ ఉత్సవాలను గూడూరులో ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. మండలస్థాయిలో ఒకేచోట తీజ్ వేడుకలు నిర్వహించే లక్ష్యంతో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి నిత్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు తీజ్ బుట్టలలో గోధుమ నారును పెంచి చివరి రోజు అంగరంగ వైభవంగా ఊరేగింపు జరిపి వాటిని వాగులో నిమజ్జనం చేస్తారు. ఈ క్రమంలో ఈనెల 9న ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తీజ్ వేడుకలను ప్రారంభించారు. అతిథులను ఆహ్వానించి బుట్టలలో గోధుమలు నానబెట్టారు. వీటికి ప్రతిరోజు సాంప్రదాయ రీతిలో పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతినిత్యం గంగాజలం పేరుతో వాగు నుండి, బావుల నుండి డప్పు నృత్యాల నడుమ నీటిని తెచ్చి బుట్టలో చల్లుతున్నారు. దీంతో బుట్టలో ఉన్న గోధుమలు క్రమంగా నారు రూపంలో ఏపుగా పెరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం గూడూరు మేజర్ పంచాయతి సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ ఇంటి నుండి బిందెలలో నీటిని తరలించి బుట్టల్లో చల్లారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటి కార్యదర్శి సురేష్‌నాయక్, వాల్యానంద కన్నెగురుస్వామి, సాధువులు పూల్య, బాలు, పలువురు బాలికలు పాల్గొన్నారు.



# పేద విద్యార్థుల పెన్నిధి తాటికొండ పుల్లయ్య

**కేసముద్రం, ఆగస్టు 14, ప్రభాతవార్త:**

మండలంలోని కేసముద్రం స్టేషన్ నివాసి కేసముద్రం స్టేషన్ మొట్టమొదటి సర్పంచ్ మరియు మొదటి ఆయిల్ మిల్లు, రైస్ మిల్లు వ్యవస్థాపకులు తాటికొండ పుల్లయ్య ప్రభుత్వ పాఠశాలలకు అండగా ఉంటూ పేద ప్రతిభ కలిగిన విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడుతున్న దాత తాటికొండ పుల్లయ్య, రంగమ్మ, మల్లయ్య మరియు తాటికొండ స్వరాజ్య లక్ష్మి, పుల్లయ్య పేరు మీదుగా ట్రస్టును నెలకొల్పుతూ పేద విద్యార్థులకు గత కొన్ని సంవత్సరాల నుండి ఆర్థిక సహాయం అందచేస్తున్నారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ ట్రస్టు ద్వారా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ సర్పంచుల పేర్లతో బ్యాం కులో ఖాతాలు తెరచి అందులో కొంత నగదు డిపాజిట్ చేశారు. ప్రతి సంవత్సరం డిపాజిట్ చేసిన మొత్తాన్ని విద్యా సంవత్సరంలో 6 నుండి 10వ తరగతి వరకు ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఆగస్టు 15న స్వతంత్ర దినోత్సవం సందర్భంగా అందచేస్తారు. ఇలాంటి ట్రస్టు నెలకొల్పినందుకు ఎంతో మంది పేద విద్యార్థులకు ఎంతగానో సహాయం అందుతుందన్నారు.



# సర్వాయి పాపన్న స్ఫూర్తితో శ్రామిక రాజ్యంకై పోరాడుదాం

**కేసముద్రం, ఆగస్టు 14, ప్రభాతవార్త:**

సామాజిక శ్రేయస్సు కోసం కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం పనిచేసి అమరులైన త్యాగమూర్తులను స్మరించుకుంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం నుండి 18వ తారీఖు వరకు గ్రామగ్రామాన సామాజిక చైతన్య యాత్రలు, సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా కల్వల గ్రామంలో ప్రతి సంవత్సరం అమరజీవి బొలగాని పుల్లయ్య వర్ధంతి రోజు నుండి సర్వాయి పాపన్న జయంతి వరకు అమరుల యాదిల పేరుతో కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు చైతన్య యాత్రకు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మోడెం వెంకటేశ్వర్లు, సొసైటీ అధ్యక్షులు వెంకన్న, గండి శ్రీను, నాగేశ్వరరావు, నారాయణ, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పథంలో డోర్నకల్ నియోజక వర్గం ముందంజ

## - ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్

**కురవి, ఆగస్టు 14, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పథంలో డోర్నకల్ నియోజక వర్గం ముందంజ ఉందని ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని తట్టుపల్లి గ్రామ శివారు చంద్యా తండా నుండి సూదనపల్లి క్రాస్ రోడ్డు వరకు 50 లక్షల వ్యయంతో నిర్మించే బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందచేయడంలో కృషి చేస్తుందన్నారు. గ్రామ శివారు తండాలలో కూడా రోడ్డు నిర్మాణాలు చేపట్టి తండావాసులకు సౌకర్యంగా ఉండేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు పద్మా నెహ్రూనాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ బజ్జూరి ఉమా పిచ్చి రెడ్డి, టీఆర్ఎస్ మండలాధ్యక్షులు తోట లాలయ్య, నాయకులు గుగులోతు రవినాయక్, దొడ్డా గోవర్ధన్ రెడ్డి, రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా ఎంపిపి జన్మదిన వేడుకలు

**గార్ల, ఆగస్టు14 ప్రభాతవార్త:**

ఎంపిపి మూడ్ శివాజీచౌహన్ జన్మధిన వేడుకలు మండల కేంద్రంలో మండల టిఆర్ఎస్ నాయకులు, అభిమానుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఎంపిపి జన్మదినం సందర్బంగా ఆదివారం స్థానిక నెహ్రు సెంటర్‌లో మండల టిఆర్ఎస్ నాయకులు, అభిమానులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుక కార్యక్రమంలో ఎంపిపి శివాజీచౌహన్ పాల్గొని కేక్ కట్‌చేయగా అందరు ఆత్మీయంగా శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంచిపెట్టారు. భవిష్యత్‌లో అయురారోగ్యాలతో మరెన్నో మంచి పదవులు అలంకరించి ప్రజలకు సేవలందించాలని కోరుకున్నారు. ఈకార్యక్రమంలో మండల రైతు సమన్వయ కన్వీనర్ గుండా వెంకటరెడ్డి, టిఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు షేక్ యాకుబ్‌పాష, మండల నాయకులు మీరాపటాన్, మల్లి బాబు, నందులాల్, శ్రీకాంత్,ఏసుమల్ల రాజశేఖర్, తదితరులున్నారు.



# విద్యుత్ ఘాతానికి గుర్రై గేదే మృతి

**గార్ల, ఆగస్టు14 ప్రభాతవార్త:**

ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికిగుర్రై పాడిగేదే మృతిచెందిన సంఘటన మండల పరిధి అంజనాపురం గ్రామంలో ఆదివారం జరిగింది. బాధిత రైతు కైరున్ తెలిపిన వివరాల ప్రకారం ప్రతిరోజులాగానే మేతకు వెళ్లినట్లు, మేతమేస్తున్న అదేగ్రామంలోని వాటర్ ప్లాంట్ సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార మ్‌ర్ వద్ద విద్యుత్ ఘాతానికి గుర్రై అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతి చెందిన గేదే సుమారు80వేల రూపాయలు విలువ చేస్తుందని, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆర్ధికంగా ఆదుకోవాలని కుటుంబసభ్యులు కోరారు.



# పురుగులమందు సేవించిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్సపొందుతు మృతి

**గార్ల, ఆగస్టు14 ప్రభాతవార్త:**

కుటుంబంలోని భార్యభర్తల మద్య తగాదాల మూలంగా మనస్థాపానికి గుర్రై పురుగుల మందు సేవించిన వ్యక్తి మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతు ఆదివారం మృతి చెందినట్లు ఎస్సై బాణోత్ వెంకన్న తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి గోపాలపురం గ్రామానికి చెందిన మట్టపల్లి సురేష్(28) భార్యభర్తల మద్య తరుచు గొడవలు జరుగుతుండేవని, ఈక్రమంలో భార్యను రాఖీపౌర్ణమి రోజున పుట్టింటికి వెళ్ళకూడదని వారించాడని తెలిపారు. చెప్పినా లెక్కచేయక పుట్టింటికి వెళ్ళడంతో మనస్థాపానికి గుర్రై పురుగుల మందు సేవించగా కుటుంబ సభ్యులు గమనించి హుటాహుటీనా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రధమచికిత్స చేసి మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతు మృతి చెందినట్లు మృతుడు అన్న మట్టపల్లి రామారావు పిర్యాదులో పెర్కొని పోలీస్‌స్టేషన్‌లో అందించిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తునట్లు ఎస్సై పెర్కొన్నారు.

# ప్రకృతిని ఆరాధిస్తూ గొప్పగా పూజించే తీజ్ ఉత్సవాలు

**- తీజ్ ఉత్సవాల్లో నృత్యం చేసిన మంత్రి సత్యవతి రాథోడ్**



**బయ్యారం, ఆగస్టు 14, ప్రభాతవార్త:** గిరిజనులు ఎంతో దైవంగా భావిస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ గొప్పగా పూజించే తీజ్ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం మండలంలోని తీజ్ ఉత్సవ వేడుకలను ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే హరిప్రియ, జెడ్పీ చైర్‌పర్సన్ ఆంగోతు బిందుతో కలిసి మంత్రి సత్యవతి రాథోడ్ ఆడిపాడి తీజ్ పండుగ సందర్భంగా గోధుమ మొలకల బుట్టలను నెత్తిమీద పెట్టుకొని గిరిజన నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ప్రోత్సహించే విధంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా గిరిజనుల పండుగలను అధికారికంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని, ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని, అహింసాయుతంగా గాంధీ మార్గంలోనే రాష్ట్రాన్ని సాధించుకున్నామని, ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ హరిసింగ్ నాయక్, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, ఎంపీపీ చేపూరి మౌనిక, ఎంపీటీసీలు శైలజ, తమ్మిశెట్టి కుమారి, సేవాలాల్ సేన జాతీయ అధ్యక్షులు సంజీవ నాయక్, నాయకులు ఆంగోతు శ్రీకాంత్ నాయక్, చెరుకుల శ్రీనివాస్, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




# అట్టహాసంగా జానపద కళాకారుల ప్రదర్శన

**హాజరైన మంత్రి, ఎంఎల్ఏ, ప్రజా ప్రతినిధులు**

**భూపాలపల్లి, ఆగస్టు14, ప్రభాతవార్త** 75వ భారత వజ్రోత్సవాల సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం సాయంత్రం జానపద కళాకారుల ప్రదర్శన అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని ఇల్లందు క్లబ్ హౌజ్‌లో జరిగిన కార్యక్రమంకు ముఖ్య అతిధిగా రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణితో కలసి పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణరెడ్డి, కలెక్టర్ భవేశ్‌మిశ్రా, అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెంవెంకటరాణి, జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ స్వర్ణలత హాజరయ్యారు. కళాకారులు స్వాతంత్ర్యం సిద్దించటానికి అమరులైన వారి విజయగాధలను స్మరిస్తూ దేశభక్తి గీతాలతో పాడుతూ పలువురిని అలరించారు.









# వజ్రోత్సవ ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

**అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్**



**ములుగు, ఆగస్టు 14, ప్రభాతవార్త :** 15 వ ఆగస్టు వేడుకల సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని ములుగు అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్ అన్నారు. కలెక్టరేట్ ఏఓ విజయ భాస్కర్ తో కలిసి ఆయన కలెక్టరేట్ ఆవరణలో చేస్తున్న ఏర్పాట్లను పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఎం. ప్రభాకర్ రావు హాజరవుతారని, ఉదయం 10.30 గంటలకు జాతీయ పతాకావిష్కరణ చేయనున్నామని తెలిపారు. స్వాతంత్ర్య వేడుకలను వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు ఉండాలని ఆయన పేర్కొన్నారు.

ఆయన వెంట ములుగు తహసీల్దార్ ఎం. సత్యనారాయణ స్వామి, పోలీస్ అధికారులు, ఉన్నారు.







